తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

16 ఫిబ్రవరి 2025

సంపుటి : 237

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

- భూమ్మిదకు వచ్చిన తరవాత ఆనేక ఆరోగ్య సమస్యలు
- వెల్లడించిన మరో ఆస్ట్రోనాట్ బుచ్ విల్మోర్

**న్యూయర్క్,తరంగాలు**

అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మిదకు చేరుకున్నాక ప్రత్యేక పరిస్థితుల్లో ఉండాల్సి

-మిగతా 2 లో

# కేబినేట్ విస్తరణ పై చర్చించలే

## రాహుల్‌తో సీఎం రేవంత్ భేటీ



- దేశానికి రోడ్‌మ్యాప్ కానున్న కులగణన
- ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్



**న్యూఢిల్లీ, తరంగాలు**

తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి .. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం

-మిగతా 2 లో



## నెట్‌జీరో సీటీగా ఫ్యూచర్ సీటీ నిర్మాణం

- డీప్యూటి సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్,**

ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 'ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో

-మిగతా 3 లో

## పది పరీక్షల నిర్వహానకు పటిష్ట భద్రత

- పరీక్షా సెంటర్ల వద్ద 8వేలకు పైగా సీసీ కెమెరాలు
- 40 మంది సిబ్బందితో కమాండ్ సెంటర్



**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో వచ్చే నెల 5వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే ఈ పరీక్షల్లో పారదర్శకత కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్న పరీక్ష కేంద్రాల్లో 8 వేలకిపైగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళికి వివరించారు.

-మిగతా 2 లో

## తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

- రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రాక
- కుంభమేళాను మరి కొన్నిరోజులు పొడిగించాలన్న అఖిలేశ్



**ప్రయాగ్‌రాజ్,**

మహాకుంభమేళా తుదిదశకు చేరుకుంటోంది. రోజురోజుకూ భక్తులు భారీగా తరలివచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఇప్పటికే 50 కోట్లమందికి పైగా గంగానదిలో పుణ్యస్నానమాచరించినట్లు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. మరో పదిరోజుల్లో ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియనుండగా.. భక్తుల తాకిడి మాత్రం తగ్గడం లేదు. ప్రయాగ్ రాజ్ వస్తున్న వారితో రోడ్లు కిక్కిరిసి

-మిగతా 2 లో

## మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

- రహదారుల అభివృద్ధి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**నల్లగొండ, తరంగాలు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు.

-మిగతా 2 లో

## మోడీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధం

- బీసీ జాబితా నుంచి ముస్లింలను తప్పిస్తే కేంద్రాన్ని ఒప్పిస్తా
- ఎనిమీ ఆస్తుల అమ్మకానికి సిద్ధం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, తరంగాలు**

బీసీ జాబితా నుంచి ముస్లింలను తప్పిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని

-మిగతా 2 లో



## మోడీ కులం పై రేవంత్ వ్యాఖ్యల్లో తప్పులేదు

- ఏడాది క్రితం అమిత్‌షాయే చెప్పారు
- దేశంలో కుల గణన చేస్తే ఆయన తన కులం ఏంటో చెప్తారు కదా?
- బీజేపీ నేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ కౌంటర్


**హైదరాబాద్**

ప్రధాని మోడీ కులంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో తప్పులేదని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ విషయాన్ని ఏడాది క్రితమే కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాయే చెప్పారని గుర్తు చేశారు. దేశంలో కులగణన చేస్తే ఆయన తన కులం ఏంటో చెబుతారని స్పష్టం చేశారు. రాహుల్‌గాంధీ కులం,

-మిగతా 2 లో

# ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బీసీ జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు
- గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి
- జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్





**ఖమ్మం,తరంగాలు**

రాష్ట్రంలో దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొందని... మాజీ సీఎం కేసీఆర్‌పై కక్షతో రైతులను బాధపెడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం మీడియాతో ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గోదావరి జలాలు కళ్ళముందే పోతున్నా పట్టించుకునే దిక్కులేదన్నారు. బనకచర్ల ప్రాజక్ట్ 190 టీఎంసీ కోసం చంద్రబాబు కొట్లాడుతున్నారని..బంకచర్లకు కేంద్రం అనుమతి ఇస్తే మన పరిస్థితి ఏంటని ఆమె ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డికి కనీసం ఈ ఏడాది కాలంలో త్తటెడు మట్టి పోయలేదన్నారు.రాజకీయాల

-మిగతా 2 లో

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# కేబినేట్ విస్తరణ చర్చించలే

(మొదటి తరువాయి)

సీఎం మీడియాతో మాట్లాడారు. కులగణన ద్వారా ప్రజాసంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను కచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని.. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని.. ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు..? ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు..? తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో..? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

# మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పులకుప్పలుగా మార్చారు

(మొదటి తరువాయి)

తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# మోడీ కులం, రాహుల్ మతంపై చర్చకు సిద్ధం

౧ (మొదటి తరువాయి)

చెప్పారు. బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ విషయం తెలిసికూడా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం నాటకాలు ఆడుతుందని విమర్శించారు. ప్రధానమంత్రి మోడీ కులం, రాహుల్ గాంధీ మతంపై చర్చకు తాము సిద్ధమనీ, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్దామా అని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని కులంపై సీఎం రేవంత్‌రెడ్డి అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. శనివారంనాడిక్కడి టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు)పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ (శత్రు ఆస్తులు) ఉన్నాయనీ, వాటిలో చాలా ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయనీ, వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలనే అంశంపై అధికారులతో చర్చించామనీ, దానిపై నివేదికను కోరినట్టు తెలిపారు. గతంలో పాకిస్తాన్‌తో యుద్ధం సందర్భంగా ఇండియా నుంచి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారనీ, పాకిస్తాన్ నుంచి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారని చెప్పారు. అయితే పాకిస్తాన్ ఆస్తుల ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుందనీ, ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్‌ను అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయనీ, మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. మోడీ ముమ్మాటికీ బీసీనే అనీ, 1994లో గుజరాత్‌లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చిందని వివరించారు. మోడీ కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీలకు మంత్రిపదవులు ఇచ్చారని తెలిపారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీ మంత్రులు ఉన్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో సర్వేచేస్తే 51 శాతం బీసీలు ఉన్నారని తేలిందనీ, ఇప్పుడు కుల గుణన సర్వేలో 46 శాతానికి ఎలా తగ్గిందని అడిగారు. రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ జరగాలనీ, రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్ అనీ, రాహుల్ తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్, ఇటలీ దేశస్తురాలనీ, మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారని ప్రశ్నించారు.

## మోడీ కులం పై రేవంత్ వ్యాఖ్యల్లో తప్పులేదు



(మొదటి తరువాయి)

మతంపై బీజేపీ ఎంపీలు బట్టేబాజ్ మాటలు మాట్లాడుతున్నారని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లింగం యాదవ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. మోడీ కులం గురించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతమో చెప్పాలని కేంద్ర మంత్రి బండి సంజరు చెప్పాలనడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కులానికి అతీతంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. కేంద్రప్రభుత్వానికి దమ్ముంటే.. దేశ వ్యాప్తంగా కులగణన చేసి బీసీల పట్ల కేంద్రానిది స్టాండ్ ఏందో చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ కులం అడగడమేందుకు? బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల గణన చేయిస్తే.. రాహుల్ గాంధీనే ఆయన కులం ఏదో చెప్తారని ప్రశ్నించారు.రాహుల్ గాంధీనే సర్వేకు వెళ్ళిన వారికి సంతకం పెట్టి మరీ ఆయన కులం, మతం ఏంటో చెబుతారని స్పష్టం చేశారు. దేశం కోసం తూటాలకు బలై ప్రాణ త్యాగం చేసిన గాంధీ కుటుంబ గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దేశం కోసం బీజేపీ నేతలు చేసిన త్యాగం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కల్వకుంట్ల కవిత పింక్ బుక్ ఓపెన్ చేస్తే ఆమె చేసిన కుంభకోణాలు బయటపడుతాయని చెప్పారు. అందుకే అటువంటి బుక్‌లు ఓపెన్ చేయొద్దని హెచ్చరించారు.

## ఏ లెక్కన 42శాతం రిజర్వేషన్లు ఇస్తారు

(మొదటి తరువాయి)

కోసం, అధికారం కోసం కొట్లాడుకుందాం కానీ రైతుల భవిష్యత్తు ఫణంగా పెట్టవద్దని హితవుపలికారు. రాష్ట్ర విభజన సభయంలో ఏడు మండలాలతో పాటు సీలేరు ప్రాజక్ట్ కోల్పోయామన్నారు. ఏపీలో టీడీపీ , బీజేపీ అలయన్స్ నడుస్తోందన్నారు. కొత్త ప్రాజెక్టుల కోసం అనుమతులు తెచ్చుకుంటున్నారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సర్వే పూర్తి చేసి ఫిగర్స్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో పెద్ద కుట్ర జరుగుతోందని విమర్శించారు. 46 శాతం ఉన్న బీసీలకు అదే స్థాయిలో విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు ఇవ్వాలన్నారు. బీసీల విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక బిల్లులు పెట్టాలన్నారు. మూడు బిల్లులు పెట్టకపోతే కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనట్టే అని అన్నారు. 'మీకు నిజాయితీ ఉంటే సిన్సియర్‌గా రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే మూడు బిల్లులు పెట్టండి. రేవంత్ రెడ్డి తనకు అవసరమైనప్పుడు బీజేపీ నేతలతో మాట్లాడిస్తుంటారని కవిత వెల్లడించారు. ఉదయం ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ కవిత పర్యటించారు. ఈ సందర్భంగా ఖమ్మం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న లక్కినేని సురేందర్‌ను పరామర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..లక్కినేని సురేందర్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. కేసీఆర్‌ను కట్టడి చేయాలని చూస్తున్నారన్నారు. కొందరిని అరెస్ట్ చేస్తే కేసీఆర్‌ను అడ్డుకున్నట్టా అని ప్రశ్నించారు. రైతుబంధు రాలేదు, భీమా రాలేదు, ఫించన్ రాలేదు, ఉద్యోగాలు రాలేదు, అన్నీ దొంగ మాటలే అంటూ విరుచుకుపడ్డారు. 14 నెలల పాలనలో దొంగ హామీలే తప్ప చేసింది లేదన్నారు. ఖచ్చితంగా ప్రశ్నిస్తామని.. పాలించడం చేతకాక అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. కేసులకు భయపడొద్దని.. ప్రజాక్షేత్రంలో పోరాడుతూనే ఉందామని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నార కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు. అక్రమ కేసులతో కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కెసిఆర్ ని, కెసిఆర్ సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికి సాధ్యం కాదని తేల్చిచెప్పారు.

## జీరో గ్రావిటీ నుంచి గ్రావిటీకి సునీత విలియమ్స్

(మొదటి తరువాయి)

ఉంటుంది. వారి దేహం సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని నాసా నిపుణులు తెలిపారు. ఇప్పటికే వారి తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవు తుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది. అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడించారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడించారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమగాములు.. భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.

## నెట్‌జీరో సీటీగా ఫ్యూచర్ సీటీ నిర్మాణం

(మొదటి తరువాయి)

ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చు కున్నాం. రాష్ట్రాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా.. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భట్టి అన్నారు.

## పది పరీక్షల నిర్వహానకు పటిష్ట భద్రత

(మొదటి తరువాయి)

ఇప్పటికే ప్రారంభమైన ఇంటర్ ప్రయోగ పరీక్షలపై పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, వాటిని బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా కఠినమైన నిఘా ఉంటుందని వివరించారు. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యా వ్యవస్థలకు ఇదొక ఉదాహరణగా నిలుస్తుందని ఆయన వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలలో ఏర్పాటు చేసిన 8 వేలకి పైగా కెమెరాలను పర్యవేక్షించడానికి 40 మంది సిబ్బందితో ఓ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న సమయంలో పారదర్శకత, సమగ్రత, భద్రతను నిర్ధారించడం ఈ నిఘా వ్యవస్థ ప్రధాన లక్ష్యం. ఈ మేరకు విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్ విశ్వేశ్వర్‌రావు, జ్యోత్స్నారెడ్డి పరీక్ష కేంద్రాల్లో కెమెరా వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఇంటర్ పరీక్షల్లో అవకతవకలకు పాల్పడకుండా లీకేజీలను నివారించడానికి, పరీక్ష మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా ఏకకాలంలో పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది. ఎస్ఎస్‌సీ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పేపర్ 1 ఫలితాలు వచ్చేశాయ్.. ఎంత మంది క్వాలిఫై అయ్యారంటే? స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ పరీక్ష ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. ఈ మేరకు కమషన్ ప్రకటనను జారీ చేసింది. కంబైన్డ్ హిందీ ట్రాన్స్‌లేటర్స్ (పేపర్-1) పరీక్ష డిసెంబర్ 9న దేశవ్యాప్తంగా కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్ష ద్వారా మొత్తం 312 ఖాళీలు భర్తీ చేయనున్నారు. పేపర్ 1లో క్వాలిఫై అయిన వారికి పేపర్2 (డిస్క్రిప్టివ్) పరీక్షకు హాజరు కావడానికి అవకాశం ఉంటుంది. పేపర్‌లో మొత్తం 2145 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్ చేసినట్లు కమిషన్ వెల్లడించింది.

## తుదిదశకు చేరుకున్న మహాకుంభమేళా

(మొదటి తరువాయి)

పోతున్నాయి. రైళ్లు కిటకిటలాడుతున్నాయి. ఇటీవల రికార్డు స్థాయిలో 350 కి.మీ. మేర వాహనాలు బారులు తీరిన విషయం తెలిసిందే. జనాలు భారీగా రావడంతో ప్రయాగ్‌రాజ్ సంగమ్ రైల్వేస్టేషన్‌ను మూసివేయాల్సిన పరిస్థితి ఎదురైంది. ఈ నేపథ్యంలో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వానికి ఓ విజ్ఞప్తి చేశారు. గతంలో కుంభమేళాను 75 రోజులు నిర్వహించిన సందర్భాలున్నాయి. కానీ ఇప్పుడు ఆ గడువు తక్కువగా ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరు మహాకుంభమేళాకు వెళ్లాలని అనుకుంటున్నారు. కానీ వెళ్లలేకపోతున్నారు. ప్రభుత్వం ఈ గడువు పెంచాలని యాదవ్ సూచించారు. ప్రతి 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలు కాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, అంచనాలకు మించి భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు వస్తున్నారు. ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వస్తుండటం గమనార్హం. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. భక్తుల సంఖ్య 50 కోట్లు దాటడంపై స్పందించిన యూపీ ప్రభుత్వం.. భారత్, చైనా మినహా అన్ని దేశాల జనాభాను ఈ సంఖ్య దాటేసిందని పేర్కొంది.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL / 2022 / 83463

# సంక్షేమ హాస్టల్ సందర్శించిన జిల్లా కలెక్టర్





**-మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ సందర్శించిన.. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి రావు పూలె, గిరిజన సంక్షేమ హాస్టల్ ను కలెక్టర్ శనివారం మధ్యాహ్నం భోజన సమయంలో సందర్శించి పరిశీలించారు. ముందుగా మహాత్మ జ్యోతి రావు పూలె హాస్టల్ లోని డైనింగ్ హాల్ ను వంట గదిని పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారాన్ని అడిగి తెలుసుకున్నారు, అక్కేడే వున్న 10వ తరగతి విద్యార్థి శశి మానేంద్ర ను సాయంత్రం అందించే



స్నాక్స్ ఆహారం, చదువు గూర్చి అడిగి తెలుసుకున్నారు.అనంతరం గిరిజన సంక్షేమ హాస్టల్ బాయ్స్ ను సందర్శించారు, డైనింగ్ హల్ ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూ తెలుసుకున్నారు. టాయిలెట్లు, చేతులు కడిగే పంపు వద్ద వున్న అపరిశుభ్రమైనా వాతావరణం వెంటనే తొలగించాలాన్నారు. పదవ తరగతి విద్యార్థులు, ప్రభాస్,పవన్ కళ్యాణ్, చరణ్ సాయిలతో మాట్లాడుతూ హాస్టల్ లో కల్పిస్తున్న సదుపాయాలపై, వారికి అందుతున్న ఆహారం,విద్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాలలోని పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధంగా సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. షెడ్యూలు ప్రకారం విద్యార్థిని, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాధించుటకు సిబ్బంది కృషి చేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట సంబంధిత వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్ కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పుల్ల శ్రీనివాస్ యాదవ్



**కేసముద్రం,ఫిబ్రవరి 15, (తరంగాలు)**
తెలంగాణ రాష్ట్ర సాధకులు తెలంగాణను సాధించి,తెచ్చిన రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రధమ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును ఆయన నివాసం ఎర్రవల్లి లో శుక్రవారం కాట్రపల్లి మాజీ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పుట్టినరోజును పురస్కరించుకొని ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆయన ప్రజలు కోరుకుంటున్నట్లు మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలనుకునే ఆకాంక్ష తొందరలోనే నెరవేరుతుందని అన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో స్ట్రీట్ వేండర్స్ మండల కమిటీ ఎన్నిక.



**కేసముద్రం, ఫిబ్రవరి 15, (తరంగాలు)**
శనివారం రోజున కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు వాంకుడోత్ అంజారి,ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి,జల్లే జయరాజు సిఐటియు సీనియర్ నాయకులు చాగంటి కిషన్ పాల్గొని మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారం చేసుకుని జీవనాన్ని సాగిస్తున్న స్ట్రీట్ వేండర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో స్ట్రీట్ వేండర్స్ కు వ్యాపార నిమిత్తం ప్రత్యేక స్థలం కేటాయించాలని అధికారులను,ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వాంకుడోత్ అంజారి,కార్యదర్శిగా భానోతు శ్రీను,ఉపాధ్యక్షులుగా అజ్మీర అనిల్,కోశాధికారిగా ఎలేందర్ ,సహాయ కార్యదర్శులు బానోతు రాజు,బాదావత్ సూర్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యాకయ్య,భూక్య లక్ష్మి,వాంకుడోత్ చంద్రబాను,బోడ పద్మ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి ఫిబ్రవరి 15 (తరంగాలు):**
మండలంలోని హిమ్మత్ నగర్ గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అని, ఊరి భౌగోళిక పరిమాణం, ఊరి నిర్మాణం పైన ప్రజలందరికి అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారని తెలిపారు. ప్రతీ ఒక్కరు దైవ చింతనను కలిగి ఉండటం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని వెల్లడించారు. ఊరిలోని వారంతా కలిసి ఐక్యమత్యంగా ఉండాలని ఊరి బాగు కోసం ప్రతి ఒక్కరు ఆలోచించాలనేది దీని వెనక ఉన్న ప్రధాన ఆంతర్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలను ప్రార్థించారు. త్వరలోనే ముదిరాజ్ కమ్యూనిటీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫాక్స్ చైర్మెన్ కరుణాకర్ రావు,మాజీ మార్కెట్ చైర్మన్ అన్న భోయిన బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ ఇల్లందుల బాబు,మాజీ సర్పంచులు మోహన్ రావు,తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, కృష్ణ మూర్తి,మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ ఎఫ్ టెస్ట్ లో విద్యార్థులకు బహుమతులు

**తరంగాలు/ సంగెం**



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ అండ్ సైన్స్ ఒలంపియాల్లో స్టేట్ లెవెల్ ర్యాంకులు సాధించిన శ్రీ వికాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు. స్టేట్ లెవెల్ బహుమతులు అందుకున్న వారు పెండ్యాల ఈశ్వర్, వైష్ణవి, డిస్టిక్ సెకండ్ బహుమతిసాధించిన వారు జి. లక్ష్మి, జె మనస్వి , అదేవిధంగా డిస్టిక్ కన్సోలేషన్ బహుమతులు పొందినటువంటి వారు ఎస్ సూర్య కుమార్, ప్రవర్తిని, కీర్తన, జశ్వంత్, వైష్ణవి శనివారం కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో అవార్డులు తీసుకోవడం జరిగింది. ఈ అవార్డులు సాధించినటువంటి విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పెండ్యాల సురేష్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ పెండ్యాల స్వప్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం పిల్లలను అభినందించడం జరిగింది.

# ఆస్పత్రుల్లో మందుల నిలువలు పారదర్శకంగా ఉండాలి

**-టాస్క్ ఫోర్స్ చీఫ్ బి ప్రేమ్ కుమార్**

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
వరంగల్ ఉమ్మడి జిల్లాల ప్రభుత్వ ఆసుపత్రుల తనిఖీ కోసం ఏర్పాటుచేసిన టార్స్ టాస్క్ ఫోర్స్ బృందం చీఫ్ తెలంగాణ ప్యారా మెడికల్ బోర్డు సెక్రటరీ వైద్య ఆరోగ్య రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ బి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందం వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది ఆసుపత్రుల్లో ఔషధాల కొరత లేకుండా చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ బృందం వరంగల్ జిల్లాలోని ప్రాంతీయ నేత్ర వైద్యశాల,కేశవాపూర్ పిహెచ్సి,వరంగల్ సెంట్రల్ మెడిసిన్ స్టోర్, రంగశాయిపేట,ఎస్ఆర్ఆర్ తోట,అర్బన్ సెల్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేసింది. వార్షిక మందుల ఇండెంట్లు మందుల నిలువలు ఈ ఔషధ వ్యాక్సిన్ విలువల గూర్చి తనిఖీలు చేసింది మందుల లెక్క పక్కాగా ఉండాలని క్షేత్రస్థాయిలో మందుల కొరత రాకుండా రోగులు ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులను ఎప్పటికప్పుడు సెంట్రల్ మెడిసిన్ స్టోర్ నుండి తెప్పించుకోవాలని,మందుల లెక్క ఈ





ఔషధిలో ఎప్పటికప్పుడు పక్కాగా పారదర్శకంగా నిర్వహించాలని వైద్యాధికారులు,ఫార్మసిస్టులను ఆదేశించారు నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు .క్షేత్రస్థాయిలో మందుల విలువల గురించి ఆసుపత్రుల్లో అడిగి తెలుసుకున్నారు .ప్రభుత్వానికి తనిఖీల నివేదిక సమర్పించనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు ఇకనుండి పూర్వపు ఉమ్మడి జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు జరుపుతామని తెలిపారు ఈ తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ టీం బృందం సభ్యులు డాక్టర్ సయ్యద్ అహ్మద్ మహేశ్వరం మెడికల్ అసోసియేట్ ప్రొఫెసర్ ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర, వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు,ఉమ్మడి జిల్లాల పూర్వపు సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇంచార్జ్ ఫార్మసిస్ట్ ఉప్పు భాస్కర్ రావు,సి ఎం ఎస్ ఫార్మసీ సూపర్వైజర్ నాగమణి, సుధాకర్ రెడ్డి,గ్రేడ్ వన్ ఫార్మసిస్ట్ నళిని,కంటి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ భరత్ కుమార్, పిహెచ్సి వైద్యాధికారులు డాక్టర్ విజయకుమార్,డాక్టర్ శశి కుమార్ రెడ్డి,డాక్టర్ పి రమ్య,డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట పట్టణ శివారులో రోడ్డు ప్రమాదం



**నర్సంపేట ఫిబ్రవరి 15 తరంగాలు:**
నర్సంపేట నుండి అశోక్ నగర్ వెళ్లే దారిలో శనివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే నర్సంపేట పట్టణం నుండి అశోక్ నగర్ వెళ్లే దారిలో చాకలి మూల దగ్గర చెన్నారావుపేట మండలానికి చెందిన కేశపాక వంశీ ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ప్రమాదం జరిగి వంశీకి తీవ్ర గాయాలు అయినాయి. గుర్తించిన స్థానికులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్య చికిత్సలు చేపించారు.

## రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ, ప్రజలు సహకరించాలి

**-కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని..ఈడీఎం ప్రశాంత్.**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
ఈఎస్డి కమిషనర్, మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డ్ సేవ మరియు మీ సేవ కేంద్రాల పనితీరును పరిశీలించడానికి శనివారం డిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టీజీటీఎస్ డి ఎం రఘుపతి, మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రం వద్ద గల ప్రభుత్వ ఈసేవ సెంటర్ ను, బయ్యారం మండలంలోని మీ సేవా కేంద్రాలను, ఆధార్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మీసేవ ఆపరేటర్లందరూ వివిధ అవసరాల కోసం మీసేవ కేంద్రాలకు వచ్చే ప్రజల వద్ద నుండి అదనపు రుసుములు వసూలు చేయకూడదని, మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. ఎవరైనా నిర్ణీత రుసుము కంటే అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు మీసేవ కేంద్రాలలో ఏదైనా సమస్యలు ఎదుర్కొన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1100 కి ఫోన్ చేయడం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వారు మీ సేవ కేంద్రాల్లో ప్రజలతో కొత్త రేషన్ కార్డులు, మరియు రేషన్ కార్డుల్లో సవరణలు నిరంతర ప్రక్రియ అని అందరూ సహకరించాలని కోరారు.

## సహకార సంఘాల పదవీకాలం పొడగింపుపై హర్షం



**గణపురం ఫిబ్రవరి 15 (తరంగాలు) :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) పాలకవర్గాల పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం పొడగించడంతో గణపురం, చెల్పూరు పిఏసిఎస్ చైర్మన్ లు గండ్ర సత్యనారాయణ రెడ్డి,కన్నబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం బాణసంచా పెల్చి ,స్వీట్స్ పంచి సంబరాలు నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పిఏసిఎస్ లకు 2020 ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించారు.ఐదేళ్లు పూర్తి కావడంతో ఈనెల 14న వాటి పదవీకాలం పూర్తయింది. ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం పాలకవర్గాల పదవికాలాన్ని ఆరు నెలలపాటు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గ్రామశాఖల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్టానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్ అంజయ్య

**అల్ ఇండియాలో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన... మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్.**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరుటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10 నుండి15 తారీఖున ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వివిఐపి, విఐపి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూచుకునే విధానంలో తెలంగాణా రాష్ట్రం తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఝార?ండ్ ఐజి ఎస్.కే సిహ్నా చేతులమీదుగా అందుకున్నారు. ఇందుకు మహబూబాబాద్ జిల్లా పోలీసుల తరఫున జిల్లా సూపర్ఇండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్, రిజర్వు డి.ఎస్.పి శ్రీనివాస్, మరియు విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్, బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినదలు తెలియజేశారు.

# విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వం

**-యూజీసీ నూతన ముసాయిదా-2025 దేశ సమాఖ్య స్ఫూర్తి కి విరుద్ధం**
**-పి.డి.ఎస్.యు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వీ**
**-కె.యు.మొదటి గేటు ముందు యూజీసీ నూతన ముసాయిదా పత్రాలు దగ్ధం**





**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా-2025 దేశ సమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమేనని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ఇటీవల యూజీసీ తీసుకువచ్చిన నూతన ముసాయిదా-2025 పత్రాలు దగ్ధం చేసి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా కాంపాటి పృథ్వి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మనుగడను నిర్వీర్యం చేసి, వాటి స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్ధకంగా మార్చే కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న విశ్వవిద్యాలయాల్లో నాణ్యత ప్రమాణాలకు, పరిశోధనల అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నరన్నారు. వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో వైస్ ఛాన్సలర్ ల నియామకాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే కనీస హక్కులను హరిస్తూ,గవర్నర్ లకు,విద్యారంగం పట్ల ఏ మాత్రం అనుభవం లేని వివిధ రంగాల్లోని బడా కార్పొరేట్ వ్యాపారవేత్తలను నియమించుకునే వెసులుబాటును యూజీసీ నూతన ముసాయిదాలో పొందుపరిచారని తీవ్రంగా ఆక్షేపించారు.మోడీ ప్రభుత్వం దేశంలోని విద్య రంగాన్ని పూర్తిగా కాషాయీకరించి, ఆదాని,అంబానీ లాంటి బడా కార్పొరేట్ వ్యక్తులకు అప్పజెప్పి, విద్యను దళిత,గిరిజన,అణగారిన పేద వర్గాలకు అందకుండా పూర్తిగా వ్యాపారమయం చేసేందుకే ఇలాంటి సంస్కరణలకు ఒడిగడుతున్నదని దుయ్యబట్టారు. పీహెచ్.డిలో అడ్మిషన్ పొందిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, ముస్లిం,మైనారిటీ రీసెర్చ్ స్కాలర్స్ అందరికీ జాతీయస్థాయి ఫెలోషిప్ ఇవ్వాలని,ఎస్సీ, ఎస్టీ,పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ (పిడిఎఫ్) నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని, విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని, యూజీసీ నూతన ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు కావ్య,పి.అనూష, కె.యు. కన్వీనర్ బాలు,నాయకులు గణేష్,వంశీ, వినయ్, యాదగిరి, హరికృష్ణ, సాయి,శ్రీజ, సాధన, రాజశేఖర్,పృధ్విరాజ్, చారి,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజు జయంతి ఉత్సవాలు





**-శ్రీ సంత్ సేవాలాల్ మన అందరి ఆరాధ్యదైవం... ఎమ్మెల్యే డా.మురళీ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ 5వ వార్డ్ అనంతరం శివారులో సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డా.భూక్యా మురి నాయక్ దంపతులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా, ఎమ్మెల్యే డా మురళీ నాయక్ సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని స్మరించుకున్నారు. సేవాలాల్ మహరాజ్ బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవచేసిన మహానుభావులని వారు పేర్కొన్నారు. సేవాలాల్ ఆదర్శాలు, బోధనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, సమాజ సమగ్రాభివృద్ధికి ప్రేరణగా ఉంటాయని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు..సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం, బోధనలు బంజారా సమాజానికి మాత్రమే కాకుండా, సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు. సేవాలాల్ సిద్దాంతాలు, సద్గుణాలు సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం స్థాపనకు దోహదపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు, నియోజకవర్గ నాయకులు, వివిధ మండలాల బంజారా నాయకులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## ఘనంగా సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాలు



**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు**
బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ములుగు రోడ్డు లోని టీజీ ట్రాన్స్కో సి.ఈ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో టీజీ ట్రాన్స్కో ఎస్టి అసోసియేషన్ వరంగల్ జోన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు...! అనంతరం టీజీ ట్రాన్స్కో ఎస్టి అసోసియేషన్ వరంగల్ జోన్ అధ్యక్షుడు వాంకుడోత్.రాజానాయక్ మాట్లాడుతూ..బంజారాల్లో సామాజిక,సాంస్కృతిక,ఆధ్యాత్మిక చైతన్యాన్ని,దేశభక్తిని నింపిన మహానీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.వీరుడిగా, సంఘ సంస్కర్తగా,దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎస్టి అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ అజ్మీర. శ్రీరామ్ నాయక్,సీఈ 400 కే.వి పుల్లయ్య, శ్రీనివాసరావు,వెంకటేశ్వర్లు, మోహన్, బోజ్యా,రవికుమార్, తిరుపతి, ప్రసాద్,చంద్రకళ,గిరిజన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నెక్కొండ,ఫిబ్రవరి 15, ( తరంగాలు):**
నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందింన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె భద్రయ్య- కోమల దంపతుల కుమారుడు వంశీ-సృజనల వివాహ మహెూత్సవానికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము,మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, జాటోత్ రమేష్ నాయక్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, గుంటుక సోమయ్య, దొనికెన సారంగపాణి, చల్లా కిషన్ రెడ్డి, గరికపాటి కృష్ణరావు, బొల్లెబోయిన వీరస్వామి, తోట సాంబయ్య, కొణిజేటి బిక్షపతి, ఈదునూరి యాకయ్య, పొడిశెట్టి సత్యం, ఈదునూరి వెంకన్న, దేవనబోయిన వీరభద్రయ్య, కారింగుల సురేష్, ఆలకుంట సురేందర్, గరికపాటి శ్రీనివాస్, రామారపు భద్రయ్య,శోభన్, చార్ల సుధీర్ రెడ్డి, గడ్డం రమేష్, బొడ్డుపల్లి రాజు, మాతంగి రాజు, ఈదునూరి శ్రీనాథ్, చెరుకు లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా కొనసాగుతున్న సీత రామచంద్రస్వామి ప్రతిష్టాపన మహోత్సవాలు





**-వేద పండితుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పూజలు**
**-రామనామ స్మరణతో మార్మోగుతున్న చెల్పూర్**
**-సోమవారం ప్రతిష్టాపన మహోత్సవం**
**-గ్రామంలో పండుగ వాతావరణం**

**గణపురం, ఫిబ్రవరి 15 (తరంగాలు):** మండలంలోని చెల్పూర్ గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాల స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయిశుక్రవారం నుండి సోమవారం



వరకు పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి ఈనెల 14వ తేదీన శుక్రవారం ప్రారంభమైన పూజలు 17వ తేదీ వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శనివారం ఉదయం 7-00 గంటలకు యాగశాల ప్రవేశం ద్వారతోరణ ధ్వజ కుంభ ఆరాధన మూర్తి కుంభ ఆరాధన శాంతి పాఠం అగ్నిప్రతిష్ఠ మూల మంత్ర మూర్తి మంత్రహోవనము నిత్యపూర్ణహుతి మూర్తులకు సంచగవ్యసోక్రణ వాస్తు హోమం పరియగ్నీకరణం తీర్థ ప్రసాద వితరణ.సా 6 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ద్వార ధ్వజ కుంభఆరాధన నిత్య హోమం జలాధివాసం నిత్యహుర్ణాహుతి తిర్థ ప్రసాద వితరణ. కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా చెల్పూర్ గ్రామంలో పండుగ వాతావరణ నెలకొంది.

# సీనియర్ సిటిజెన్ కు ఇండియన్ రైల్వే కానుక

**-భారతీయ రైల్వేస్ సీనియర్ సిటిజన్ టికెట్ డిస్కౌంట్**
**- సీనియర్ సిటిజన్లు గమనించండి, రైలు టికెట్ పై 50% రాయితీ, కొత్త విధానం అందరిని ఆశ్చర్యపరిచింది**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
భారతీయ రైల్వేస్ సీనియర్ సిటిజన్ల కోసం కొత్త విధానాన్ని ప్రకటించింది, ఇది అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ కొత్త విధానం ప్రకారం, సీనియర్ సిటిజన్లకు రైలు టికెట్లపై 50% వరకు డిస్కౌంట్ లభిస్తుంది. ఈ నిర్ణయం వయస్సు మీద పడిన వారికి పెద్ద ఊరటగా మారింది, ముఖ్యంగా టికెట్ ధరల భారంతో ప్రయాణం చేయలేకపోయిన వారికి.ఈ కొత్త విధానం, ఆర్థికంగా సీనియర్ సిటిజన్లకు మేలు చేయడంతో పాటు, తమ కుటుంబ సభ్యులను కలవడానికి మరియు కొత్త ప్రదేశాలను సందర్శించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ వ్యాసంలో, ఈ కొత్త విధానం గురించి పూర్తిగా వివరించబడింది, ఇందులో అర్హత ప్రమాణాలు, రాయితీ పరిమితి, మరియు దీని ప్రయోజనాలను పొందే మార్గాలు ఉన్నాయి.సీనియర్ సిటిజన్ రైలు టికెట్ డిస్కౌంట్: ముఖ్యాంశాలు....
ఈ కొత్త విధానంలో, సీనియర్ సిటిజన్ల నిర్వచనంలో కొన్ని మార్పులు చేయబడ్డాయి. పురుషుల అర్హత వయస్సు 60 సంవత్సరాలు కాగా, మహిళలకు ఇది 58 సంవత్సరాలు. ఈ మార్పు ద్వారా మరింత మందికి ఈ పథకం లబ్ధి చేకూరే అవకాశం ఉంది.

**వయస్సు నిర్ధారణ కోసం అంగీకరించిన పత్రాలు:**
ఆధార్ కార్డు,
పాన్ కార్డు,
పాస్‌పోర్ట్,
డ్రైవింగ్ లైసెన్స్,
ఓటర్ ఐడీ కార్డు,
పెన్షన్ పాస్‌బుక్,
మీరు టికెట్ బుక్ చేసేటప్పుడు లేదా ప్రయాణ సమయంలో వీటిలో ఏదైనా ఒక పత్రం కలిగి ఉండడం తప్పనిసరి.

**వర్గాల వారీగా డిస్కౌంట్ వివరాలు:**
స్లీపర్ క్లాస్ -50% రాయితీ
ఏసి 3-టైర్ - 40% రాయితీ, ఏసి 2-టైర్-35% రాయితీ,
ఏసి ఫస్ట్ క్లాస్-30% రాయితీ,జనరల్ మరియు సెకండ్ సిట్టింగ్ -45% రాయితీ.ఈ రాయితీ అన్ని రకాల రైళ్లకు వర్తిస్తుంది, అందులో మెయిల్/ఎక్స్‌ప్రెస్, రాజధాని, శతాబ్దీ, మరియు ఇతర ప్రత్యేక రైళ్లు కూడా ఉన్నాయి.

**టికెట్ బుకింగ్ ప్రక్రియ:**
సీనియర్ సిటిజన్లు ఈ రాయితీని రెండు మార్గాలలో పొందవచ్చు:
1. ఆన్లైన్ బుకింగ్: ఐఆర్సిటిసి అధికారిక వెబ్‌సైట్ లేదా మొబైల్ యాప్ ద్వారా
2. రైల్వే టికెట్ కౌంటర్: ఏదైనా రైల్వే స్టేషన్‌లోని టికెట్ కౌంటర్ ద్వారా

**ఆన్లైన్ బుకింగ్ దశలు:**
1. ఐ ఆర్ సి టి సి వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వండి 2. మీ ప్రయాణ వివరాలు నమోదు చేయండి.
3. ప్రయాణికుల వివరాలు నింపే సమయంలో సీనియర్ సిటిజన్ ఎంపికను ఎంచుకోండి.
4. మీ వయస్సు మరియు లింగాన్ని నిర్ధారించండి
5. చెల్లింపు చేసి మీ ఈ-టికెట్ పొందండి
సీనియర్ సిటిజన్లకు ఉచిత సదుపాయాలు!ప్రయోజనాలు & సదుపాయాలు:
ఆర్థిక ఊరట: 50% వరకు డిస్కౌంట్ వలన ప్రయాణ వ్యయం తగ్గుతుంది.
మెరుగైన వసతులు: డిస్కౌంట్ వలన సీనియర్ సిటిజన్లు మెరుగైన తరగతులలో ప్రయాణించవచ్చు.

**ప్రాధాన్యత కేటాయింపు:**
లోవర్ (కింది) బెర్త్ కేటాయింపులో సీనియర్ సిటిజన్లకు ప్రాధాన్యత.
వీల్చేర్ సదుపాయం: అవసరమైన స్థితిలో స్టేషన్లలో వీల్చేర్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.
వైద్య సహాయం: అత్యవసర పరిస్థితుల్లో రైల్లో వైద్య సహాయం లభిస్తుంది.ముఖ్యంగా గమనించాల్సిన విషయాలు:రాయితీ పొందేందుకు చెల్లుబాటు అయ్యే వయస్సు ధృవీకరణ పత్రం తప్పనిసరి.ఈ రాయితీ కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది.టికెట్ తనిఖీ సమయంలో వయస్సు ధృవీకరణ పత్రాన్ని చూపించాలి.తత్కాల్ టికెట్లకు ఈ రాయితీ వర్తించదు.సీనియర్ సిటిజన్‌తో ప్రయాణించే ఇతర ప్రయాణికులకు రాయితీ వర్తించదు.

**తరచుగా అడిగే ప్రశ్నలు ( ఎఫ్ ఏ క్యూ ఎస్):**
1. ఈ డిస్కౌంట్ అన్ని రైళ్లకు వర్తిస్తుందా?
అవును, ఇది దాదాపు అన్ని రైళ్లకు వర్తిస్తుంది. అయితే కొన్ని ప్రత్యేక రైళ్లకు వర్తించకపోవచ్చు.
2. ప్రతి ప్రయాణానికి మళ్లీ అప్లై చేయాలా?
లేదు, ఐ ఆర్ సి టి సి ప్రొఫైల్‌లో ఒకసారి అప్‌డేట్ చేసుకున్న తరువాత ప్రతి బుకింగ్ సమయంలో ఆటోమేటిక్‌గా రాయితీ పొందవచ్చు.
3. నేను మరొకరి కోసం టికెట్ బుక్ చేయవచ్చా?
అవును, మీరు మరో సీనియర్ సిటిజన్ కోసం టికెట్ బుక్ చేయవచ్చు. కానీ వారి వద్ద చెల్లుబాటు అయ్యే వయస్సు ధృవీకరణ పత్రం ఉండాలి.
4. రాయితీ ఉన్న టికెట్లకు రిఫండ్ పరిమితులు ఏమైనా ఉన్నాయా?
లేదు, రాయితీ టికెట్ల రిఫండ్ నిబంధనలు సాధారణ టికెట్లతో సమానమే.
5. విదేశీ సీనియర్ సిటిజన్లకు ఈ రాయితీ వర్తిస్తుందా?
లేదు, ఇది కేవలం భారతీయ పౌరులకు మాత్రమే వర్తిస్తుంది.

**భవిష్యత్ అంచనాలు:**
ఈ కొత్త విధానం విజయవంతంగా అమలు అయిన తరువాత, భవిష్యత్తులో మరింత మెరుగుదల అవకాశం ఉంది:డిజిటల్ ఐడెంటిఫికేషన్: ఆధార్ అనుసంధానమైన డిజిటల్ ఐడెంటిటీ ద్వారా ప్రక్రియ మరింత సులభం అవుతుంది.
స్మార్ట్ కార్డ్: సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక స్మార్ట్ కార్డులు, ప్రయాణ ప్రయోజనాలను ఏకీకృతం చేయడానికి. మొబైల్ యాప్: సీనియర్ సిటిజన్ల ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతం చేసే ప్రత్యేక మొబైల్ యాప్. అంతర్జాతీయ సహకారం: భవిష్యత్తులో, ఈ రాయితీ అంతర్జాతీయ ప్రయాణాలకు కూడా వర్తించవచ్చు.

# బాధిత కుటుంబానికి ఒక క్వింటా బియ్యం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**కేసముద్రం, ఫిబ్రవరి 15, (తరంగాలు)**
ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తండ శ్రీను సతీమణి తండా శోభ ఇటీవల అకాల మరణం చందగా వారి దశ దిన కర్మ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో (హరికృష్ణ ఇండస్ట్రీస్ 25 కిలోలు) ఒక క్వింటాల్ బియ్యాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నూకల వెంకటేశ్వర్లు,కట్ల పాపయ్య,నలకుర్తి ఉప్పల్లయ్య, సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు అరిగే విజేందర్,నాయకులు తండ రామయ్య, తండా వెంకటేశ్వర్లు,వెంకన్న,కోమాకుల రమేష్,తండా సంపత్,బోనగిరి రమేష్, వీరయ్య,జోగు రామన్న, చాగంటి వెంకటేశ్వర్లు,పందిరి రాజు,వెంకన్న, సుమన్, అనిల్ యూత్ సభ్యులు శ్రీకాంత్ ,రాకేష్ కార్తీక్,శివ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ల గ్రామంలో కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసినారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. జాగీర్దార్, జమీందార్, పటేల్ పట్వారి వ్యవస్థకు వ్యతిరేకంగా ఎట్టి చాకిరి పోవాలని, దున్నే వాడికి భూమి కావాలని, గీసే వాడికి చెట్టు కావాలని ఎమ్మెల్యేగా, ఎంపీగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు, ఎనలేని సేవ చేశారన్నారు. చదువుకునే పేద విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్,సిపిఐ ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్,ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండి నయీమ్, జిల్లా మహిళా సంఘం గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, కూరెళ్ళ గౌడ సంఘం అధ్యక్షులు సుదగాని మల్లేశం గౌడ్, ఎరుకల స్వామిగౌడ్ , కప్పల బాలరాజ్, బూరుగు భాష, తోనుపునూరి ఉప్పలయ్య,ఎరుకల సత్తయ్య, మరిపెల్లి మల్లయ్య (మాజీ ఉపసర్పంచ్,) సిపిఐ శాఖ కార్యదర్శి మారుపాక మల్లేష్,సహాయ కార్యదర్శి సోమనబోయిన నరసింహ, పసునూరి నారాయణ, బుర్ర వెంకటయ్య, బండ బీరయ్య, సుదగాని నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి బంజారాహిల్స్ కాలనీలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని బంజారాహిల్స్ కాలనీలో 31 వ వార్డు మాజీ కౌన్సిలర్ బానోతు వెంకట్ నర్సింగ్ నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమాన్ని బంజారా సాంప్రదాయం ప్రకారం భోగ్ బండార్ చేసి సేవాలాల్ మహారాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వాహకులు వెంకట్ నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ చూపిన బాటలో నడవాలని సేవాలాల్ మహారాజు స్ఫూర్తితో బంజారా ప్రజలు హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. అహింస మార్గానికి చెడు ఆసనాలకు దూరంగా ఉండాలని వెంకట నర్సింగ్ నాయక్ భువనగిరి జిల్లా కేంద్రంలో బంజారా భవన్ నిర్మాణం కోసం కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి తుర్కపల్లి మండల అధ్యక్షులు చత్రు నాయక్, రిటైర్డ్ ఉద్యోగులు బానోతు జానయ్య నాయక్, సోమ్లా నాయక్, పూజారి భీమా నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్, పి ఎం సి రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్, గుగులోతు వెంకన్న నాయక్, హెడ్మాస్టర్ రవీందర్ నాయక్, మలోత్ అప్పయ్య నాయక్, భాస్కర్ నాయక్, నరేందర్ నాయక్, సంతోష్ నాయక్, బబ్లూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఘనంగా ధర్మభిక్షంగౌడ్ జయంతి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం 103 వ జయంతి శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ధర్మ భిక్షం చిత్ర పటానికి మార్కెట్ ఛైర్మన్ నునేముంతల విమల వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన మహాయోధుడు ధర్మబిక్షమని, పేద ప్రజల బాగు కోసం పనిచేసిన గొప్ప నాయకుడు ధర్మభిక్షం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు పంజల నరసయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్ బొడిగే నర్సింహ,పాశం వినోద,రంగ సత్యనారాయణ, గడ్డం దశరత,నాతి రాజు,సిద్ధులు, ఉప్పలయ్య,మల్లేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## పారుతున్న బిక్కేరు వాగును సందర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

### రైతుల కళ్ళల్లో దగ్గరుండి ఆనందం చూసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కురు మండల కేంద్రంలో గలగలా పారుతున్న బిక్కేరు వాగును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. గుండాల మండలం నుండి మోత్కురు మీదుగా ఆత్మకూరు(ఎం)మండలంలో ముఖ్య నాయకుల,కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న సందర్భంగా బిక్కేరు వాగుపై రైతులు సంతోషంతో వాగు వీక్షిస్తున్న సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వారిని చూసి ఆగి రైతులతో మాట్లాడరు. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు సార్లు ఈ వాగు ద్వారా మా పంట పొలాలు,గ్రామాల చేరువులకు నీళ్లు అందిచినందుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సిపిఎం సీనియర్ నాయకుడు మోరిగాడి అశోక్ కూమారుడి వివాహం

### హాజరై నూతన వధువరులను ఆశీర్వధించిన సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాలరాజు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం హనమాపురంలో ఆలేరు సిపిఎం సీనియర్ నాయకులు మోరిగాడి అశోక్ కుమారుడు వివేక్ వివాహ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా నాయకులు మద్దెల రాజయ్య, ఇక్బాల్ , మొరిగాడి చంద్రశేఖర్, ఐఎస్టీయుసీ జిల్లా నాయకులు ఆలేటి అనిల్, మోరిగాడి రమేష్, ఘనగాని మల్లేశం, చెన్న రాజేష్, మోడీగారి కిష్టయ్య,తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## నల్లు సుధాకర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

### నల్లు సుధాకర్ రెడ్డి కి 5 ఏ ఎం వాకర్స్ మిత్రబృందం తరపున జన్మదిన శుభాకాంక్షలు..



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**

మహబూబాబాద్ జిల్లా సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ కామ్రేడ్ నల్లు సుధాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా, 5 ఏ ఎం వాకర్స్ మిత్రుల ఆధ్వర్యంలో బైపాస్ రోడ్ లోని తిరుమల నర్సరీలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి, మహబూబాబాద్ జిల్లా సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళితరత్న కామ సంజీవరావు, మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, ఏ బి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, కేజీ కేఎస్ మండల కన్వీనర్ మండ విక్రం గౌడ్,మెడికల్ రవి, తీగల రాజేందర్ ఎల్ఐసి ఏజెంట్, సుధీర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ జయంతి వేడుకలు





**నెక్కొండ,ఫిబ్రవరి 15, ( తరంగాలు):** బంజారా ఆరాధ్య దైవమైన సంత్ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకలను బంజారా గోర్ మాటి ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలు వారం రోజులపాటు జరుగుతాయని వరంగల్ రూరల్ జిల్లా గోర్ బంజారా యూత్ ఫెడరేషన్ గోర్భ్రాంజ ప్రజలను పిలుపునిచ్చారు. ఈ ఉత్సవాలలో ప్రతి గ్రామంలో ఉన్నటువంటి బంజారా ప్రజలు పాల్గొని సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు అదేవిధంగా ప్రతి గ్రామంలో సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టాపించాలన్నారు. ఈ సమావేశంలో గోరుమాటి ప్రజలు తమ మనోభావాలను వ్యక్తం చేశారు. సంత్ అనగా సత్ప్రవర్తనతో ఉండడం అని అర్థం కావున నేటి సమాజంలో ఉన్నటువంటి బంజారా ప్రజలు దృఢమైన ఆలోచనలతోటి సత్ప్రవర్తనను కలిగి సమాజంలో ఉన్నత స్థానంలో ఎదగడానికి కృషి చేయాలని సంతు సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రజలను బోధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, గోరుమాటి లైవ్ ఐకీయ వేదిక నాయక్ మాలోత్ దేవేందర్ వాంకుడోత్ శంకర్, బోడ శ్రీకాంత్, ఎం .రమేష్, అనిల్ , బోడ ప్రవీణ్, బోడ భాస్కర్ వీరన్న, బానోత్ శ్రీకాంత్, జాటోత్ అనిల్, జాటోత్ బిక్షపతి, భూక్య చిట్టిబాబు, భూక్య రాజు, తేజావత్ వంశీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రాయిగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



### -బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకున్న బాల నృత్యకారుల బృందం
### -టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవిని సన్మానించిన ఆలయ నిర్వాహకులు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రి భువనగిరి జిల్లా సమీపంలోని ??రాయగిరి యాదగిరిగుట్ట చేరువలో తూర్పు భాగం కొండలపైన స్వయంభువుగా వెలసిన శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి ఏటా మాఘమాసం ఫిబ్రవరి నెలలో స్వామివారి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలను జరుపుకుంటారు. రాష్ట్ర నలుమూలల నుండి వేలాది భక్తులు తరలివచ్చి జరిగే బ్రహ్మోత్సవాలలో పాల్గొని కోరిన కోరికలను తీర్చే స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లిస్తుంటారు. శుక్రవారం టిపిసిసి డెలిగేట్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్లానింగ్ బోర్డ్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నిర్వాహకులు వారికి స్వాగతం పలికి స్వామివారి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రవికుమార్ మాట్లాడుతూ ఆలయ నిర్వాహకులు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం కీర్తనలు, బాలల కళాకారుల బృందాలచే ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయని అన్నారు. బ్రహ్మోత్సవాలల్లో పాల్గొనే భక్తుల కోసం ఆలయ నిర్వాహకులు మౌలిక వసతులు కల్పించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రజలకు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని చిన్నారుల బృందం నాట్య కళాకారుల బాలల బృందాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు తంగళ్ళపల్లి రవికుమార్ ని శాలువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రజల మనిషి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** తెలంగాణ సాయుధ పోరాట యోధులు ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు కీర్తిశేషులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం 103 వ జయంతి కార్యక్రమం శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నివాళులు అర్పించారు .నివాళులు అర్పించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో 1990-1995 సంవత్సరాలలో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు భారీ మెజారిటీతో ప్రజలు



ధర్మభిక్షంను గెలిపించుకున్నారని రెండవసారి ఎన్నికలలో 480 మంది అభ్యర్థులు నిలబడగా ధర్మభిక్షం గుర్తు కంకి కొడవలి న్యూస్ పేపర్ లాంటి బ్యాలెట్ పేపర్లో గుర్తించి ఓటు వేసి 76 వేల మెజార్టీతో గెలిపించడం భారత ఎన్నికల చరిత్రలోనే అపూర్వమైన సంఘటనగా వారు గుర్తు చేశారు. ధర్మభిక్షం జైలు నుండి తప్పించుకున్న ప్రమాదకర ఖైదీగా నల్లగొండ చంచల్గూడా ఔరంగాబాద్ జైల్లో చిత్రహింసలు అనుభవించినారని గుర్తు చేశారు. ధర్మభిక్షం ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేసినారని అందుకే ప్రజల మనిషిగా గుర్తింపు పొందినారని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సురుపంగా శివలింగం, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, సిపిఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తాపుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, నాయకులు చింతల పెంటయ్య, బద్దం వెంకటరెడ్డి, కోట శంకర్, షర్ఫుద్దీన్, ఎండి బాబా, చిక్క నరసయ్య, ఎండి జహంగీర్, గుజ్జ సత్యనారాయణ, జోగు ఆంజనేయులు, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# అమరుల స్ఫూర్తితో కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తాము

**-కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రములో శనివారం రోజు కామ్రేడ్ ధర్మభిక్షం జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్ మాట్లాడుతూ కామ్రేడ్ ధర్మ భిక్షం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసి, వాటి పరిష్కారం కోసం కృషి చేశాడని, కల్లు గీతకార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడిగా కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పని చేసి, హక్రాజు మములలు రద్దుకై, చెట్టు పన్ను,అడ్డపన్ను రద్దుకై, ఎమ్మెల్యేగా,ఎంపీగా నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్మించిన గొప్ప వ్యక్తి ధర్మభిక్షం అని అన్నారు.ఆ మహనీయుని స్ఫూర్తితో గీత కార్మికుల హక్కులకై, గీత కార్మికుల సంక్షేమము కోసం బడ్జెట్లో 5000 కోట్లు కేటాయించాలని ,సేఫ్టీ మోకులు సొసైటిలో ఉన్న ప్రతి సభ్యుడికి ఇవ్వాలని, గీత కార్మికులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఎక్సుగ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు కోరుకోప్పుల కిష్టయ్య, నల్ల మాస తులసయ్య, రైతు సంఘం నాయకులు పిక్క గణేశ్, బహుజన నాయకులు తుంగ కుమార్, కల్లుగీతా కార్మిక సంఘం నాయకులు దూపటి లింగయ్య, ఆరె బాలరాజు, సూధగాని రాజయ్య, గ్యార భాస్కర్, రాజయ్య, సత్తయ్య సోమయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయి





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా**

**-దేశాయి పేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొన్న కలెక్టర్**

**-విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలెక్టర్ చిట్ చాట్....**

**-శనివారం జిల్లా వ్యాప్తం గా 125 పాఠశాలల్లో విద్యార్థి తల్లిదండ్రుల సమావేశాలు..**



**వరంగల్ ప్రతినిధి,15 ఫిబ్రవరి,తరంగాలు :** విద్యార్థుల సమస్యల పరిష్కారానికి తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల సమావేశాలు దిక్సూచిగా నిలుస్తాయని వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా అభిప్రాయపడ్డారు.శనివారం వరంగల్ జిల్లా పరిధి దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో నిర్వహించిన పేరెంట్స్ సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థులు వారి తల్లిదండ్రులలో కలెక్టర్ చిట్ చాట్ నిర్వహించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో శనివారం విద్యార్థి తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశం పాఠశాల పటిష్టతకు విద్యార్థి వికాసానికి, సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్థాయని, ఇలాంటి సమావేశాలు విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రుల మధ్య ఆత్మీయ వారధిని నిలుస్తాయని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లల చదువు ప్రవర్తన క్రమశిక్షణ తల్లిదండ్రులు తెలుసుకోవచ్చునని అన్నారు. పిల్లల విద్యా విధాన తీరు పై వారం లో ఒకసారి అయినా సమీక్షించాలని, పిల్లల విద్య సంబంధిత అంశాలపై ఆయా సబ్జెక్టులు బోధించే టీచర్లతో చర్చించాలని కలెక్టర్ అన్నారు. పదవ తరగతి చదివే విద్యార్థులు రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు జిల్లా కు మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులు క్రమశిక్షణను అవలంబిస్తే విద్య తానంతట అదే వస్తుందని, విద్యార్థులకు ఉపాధ్యాయుల బోధన ఎంత అవసరమో తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా అంతే అవసరమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు వారి నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన తీరుపై కలెక్టర్ అడిగి తెలుసుకునే క్రమంలో బాగుందని విద్యార్థులు తల్లిదండ్రులు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్ పై పోలీసులు సంచలన వ్యాఖ్యలు

**-వైరా డి.ఎస్.పి ఏఆర్ రెహమాన్**



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 15తరంగాలు ఖమ్మం :** ఆర్మీ జవాన్ పై ఖమ్మం జిల్లా వైరా ఏసీపీ రహమాన్ శనివారం సంచలన ప్రకటన విడుదల చేశారు.చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంకు వద్ద జరిగిన ఘటనలో అనూహ్యంగా తలదూర్చి, వివాదాస్పద ఘటనకు కారకుడైనట్లు భావిస్తున్న ఆర్మీ జవాన్ చివరికి పోలీసులపైనే సోషల్ మీడియాలో ఆరోపణలకు దిగిన నేపథ్యంలో వైరా ఏసీపీ ఈ ప్రకటన జారీ చేయడం విశేషం. ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం..బూదాల మనోజ్ అనే ఆర్మీ జవాన్ విధులకు వెళ్లకుండా గైర్హాజరై తప్పించుకుని తిరుగుతున్నాడు.ఈ నేపథ్యంలో ఆర్మీ అధికారులు డిజెక్టర్ ఉత్తర్వులతోపాటు అతన్ని పట్టుకునేందుకు వారెంట్ జారీ చేశారు.దీంతో ఖమ్మం పోలీసులు నిన్న బూదాల మనోజ్ ను అదుపులోకి తీసుకుని హైదరాబాద్ లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్ లో అప్పగించారు.గతంలో కూడా విధులకు వెళ్లకుండా గైర్హాజరై తప్పించుకుని తిరుగుతున్న నేపథ్యంలో ఆర్మీ అధికారులకు అప్పగించినప్పటికీ పారిపోయి వచ్చాడని ఏసీపీ రహమాన్ తెలిపారు.అంతేగాక ఓ యువతిని లైంగికంగా వేధించిన కేసుతో పాటు భార్యను వేధింపులకు గురి చేసినటువంటి పలు క్రిమినల్ కేసుల్లో ఇతను నిందితునిగా ఉన్నాడని వైరా ఏసీపీ పేర్కొన్నారు.చింతకాని మండలం నాగులవంచ పెట్రోల్ బంక్ వద్ద జరిగిన దాడి కేసులో నిందితుడిగా విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్ వచ్చిన తనపై పలువురు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బూదాల మనోజ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల్లో ఇద్దరు వ్యక్తులపై అట్రాసిటి కేసు నమోదు చేసి పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.అయితే ఈ కేసులో ఎలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతున్నప్పటికీ బూదాల మనోజ్ అనే ఆర్మీ జవాన్ ఉద్దేశ్యపూర్వకంగా సామజిక మాధ్యమాలలో స్థానిక పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తూ పోలీసుల మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించడం సరికాదని ఏసీపీ రహమాన్ అన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఎవరినీ ఉపేక్షించబోమని ఏసీపీ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఆర్థిక సహాయం అందజేసిన డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వరిగంటి కృష్ణ తండ్రి వరిగంటి వెంకటయ్య ఇటీవల స్వర్గస్తులైనారు. శనివారం రోజున వారి ఇంటికి వెళ్లి పరామర్శించి తన వంతు సహాయంగా 5వేల రూపాయలు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, అరుణ్ కుమార్, శ్రీనివాస్, భాస్కర్, బాలయ్య, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి శనివారం రోజు వివిధ వివాహ కార్యక్రమాలలో పాల్గొన్నారు.బిఆర్ఎస్ యువ నాయకులు మాసాయిపేట గ్రామానికి చెందిన మైలారం స్వామి వివాహం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో జరిగిన సందర్భంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. అనంతరం బొమ్మలరామారం మండల కేంద్రంలో హరిప్రియ-జనార్ధన్ రావుల వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**-ముఖ్య అతిధిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున మండల కేంద్రంలోని జేఏఎస్ గార్డెన్ మరియు ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ముఖాముఖీ సమావేశం నిర్వహించడం జరుగింది. ముఖ్య అతిధిగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి ,మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ హాజరై మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు గ్రూపులు లేకుండా అందరూ నాయకులను కార్యకర్తలను కలుపుకుని పోవాలని కాంగ్రెసు పార్టీ అభర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్, తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, పట్టణ అధ్యక్షుడు పోతగానీ మల్లేశం గౌడ్, మాజీ ఎంపిటిసిలు కందడి అనంత రెడ్డి, కట్టెకోల హనుమంత్ గౌడ్,తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,మండల నాయకులు బత్తిని ఉప్పలయ్య గౌడ్,మామిడి మోహన్ రెడ్డి, యూత్ కాంగ్రెసు, మహిళ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు పాల్గొన్నారు.

# కులగణనలో పాల్గొనని వారికి నేటి నుంచి నమోదు కార్యక్రమం

### పాల్గొనని వారికోసం మరో అవకాశం కల్పించిన ప్రభుత్వం

### ఎంపిడిఓ జె రాములు నాయక్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కులగణనలో పాల్గొనని వారికోసం తెలంగాణ ప్రభుత్వం మరో అవకాశం ఇచ్చింది. నేటి నుంచి 28 ఫిబ్రవరి వరకు టోల్ ఫ్రీ నంబరు: 040 21111111 కు కాల్ చేస్తే ఎన్యూమరేటర్లు వారి ఇంటికి వచ్చి వివరాలు సేకరిస్తారు. మీ సమీపంలో ఉన్న ప్రజాపాలన కేంద్రం ఎంపిడిఓ ఆఫీసుకు వెళ్లి వివరాలు నమోదు చేసుకోవచ్చునని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# నాయకులతో కలిసి చాయ్ తాగిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 15,(తరంగాలు):** మండల కేంద్రంలో గాంధీ సెంటర్ వద్ద ఒక టి దుకాణం లోనికి వెళ్లి చాయ్ భాయ్ చాయ్ అంటూ అభిమానంగా పిలుపునందిస్తూ టి ఆర్డర్ ఇచ్చారు. అక్కడికి వచ్చిన నాయకులందరికీ కూడా చాయ్ ఇవ్వమని తెలిపారు. మండలం చెందిన నాయకులతో ముచ్చటిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ చాయ్ తాగారు. ఒక్కసారిగా టి దుకాణంలో ఎమ్మెల్యే ప్రత్యక్షం కాగా అధిక సంఖ్యలో అక్కడ ప్రజలు గుమిగూడారు. ఎప్పుడు ప్రజల మధ్య ఉండేవ్యక్తి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని కొనియాడారు. అలాగే ఎమ్మెల్యే తో కలిసి చాయ్ తాగిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, ఫాక్స్ చైర్మన్ కర్ణాకర్ రావు, జిల్లా నాయకులు రాజేష్ నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్లు బిక్షపతి, గుజ్జరి రాజు, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ సంపత్ రెడ్డి,అన్నెపు అశోక్, మండల నాయకులు సోమేశ్వర్, సారంగపాణి అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ టిడిపి శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
టిడిపి మహబూబాద్ మండల అధ్యక్షులు భానోత్ హరికిషన్. అధ్యక్షతన జిల్లా టిడిపి ఆఫీస్ లో సేవాలాల్ జయంతి ఘనంగా జరిగినవి. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ మహబూబాబాద్ కన్వీనర్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులువేసి ,ఇతర కులాలవారికి కూడా ఆదర్శమూర్తి నిలిచారని అన్నారు.

భూక్య సునీత మంగిలాల్ టిడిపి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించి,సేవాలాల్ మహారాజ్ చరిత్రను పాఠ్యపుస్తకాలలో ప్రచురించాలని డిమాండ్ చేసారు. దారవత్ వెంకటేశ్ నాయక్ టిడిపి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ను లంబాడీలు దేవుడిగా భావించి కోలుస్తారని,వారి జయంతిని పండుగలా జరుపుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెమ్ చంద్ వ్యాస్ టిడిపి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యులు,కోండపల్లి రామచంద్రమ్మ మాజీ ఎంపీటీసీ. పట్టణ ఎస్టీ సెల్ అద్యక్షులు బాలు నాయక్ ,రెగడితండా టిడిపి అద్యక్షులు బానోతు బద్రు,టిడిపి యువత నాయకులు దోంతు నరేశ్, బానోతు మంగిలాల్ ,విజయ. తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ తెలంగాణ గిరిజన సమైక్య ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకలు







**-గిరిజనుల ఆరాధ్య దైవం సేవలాల్ మార్గంలో నడవాలి.... సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి.**

**-అనంతారంలోని శ్రీ సంతు సేవాలాల్ దేవాలయ వివాదాస్పద సమస్య ను పరిష్కరించాల,..**

**-శ్రీ సంతు సేవాలాల్ దేవాలయ స్థలంపై మాజీ ఎమ్మెల్యే పై చర్యలు మానుకోవాలి.**

**-అనంతారం సేవాలాల్ దేవాలయాన్ని సందర్శించిన నేతలు.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
మహబూబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి వేడుకల సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అనుబంధ తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో నేడు ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ అనంతరం శ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ దేవాలయ స్థలం విషయంలో నాటి మాజీ ఎమ్మెల్యే వివాదం చేయొద్దని అన్నారు నాడు సంతు సేవాలాల్ దేవాలయ గుడి కోసం కొమరమల్లు యాదవ్ దగ్గర తీసుకున్న స్థలం ఇది నాడు ఎన్నో వివాదాల మధ్య అసైన్డ్ భూమి అని సేవాలాల్ గుడి కోసమని తీసుకున్న స్థలం ఇప్పుడు మాజీ ఎమ్మెల్యే దానిపై వివాదం చేయడం సరికాదు అని అన్నారు అక్కడ నిర్మాణ దశలో ఉన్న కట్టడాలను ప్రభుత్వం వెంటనే పూర్తి చేసి సంతు సేవాలాల్ దేవాలయనికి ఉపయోగించాలని అన్నారు, నాటి ఎమ్మెల్యే ఇది సేవాలాల్ గుడి కోసం అని చెప్పి ఇప్పుడు నా సొంత స్థలం అని ప్రచారం నిర్వహించుకోవడం కరెక్ట్ కాదని అది సేవాలాల్ మహారాజ్ దేవాలయానికే చెందుతుందని తెలిపారు మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవం అన్నారు ఆయన భక్తి మార్గంలో గిరిజన సోదరులు నడవాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి గిరిజన సమాఖ్య నేతలు మాలోతు రవీందర్, రాము నాయక్ లింగ్యా నాయక్, బిచ్చు చౌహాన్, హరిలాల్, సేవాలల్ అనిల్, పెరుగు కుమార్, వెలుగు శ్రావణ్, మెతుకు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవలాల్ ను ఆదర్శంగా తీసుకోవాలి

**-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**నెక్కొండ ఫిబ్రవరి 15 ( తరంగాలు) :** లంబాడీ సోదర సోదరీమణులు తమ హక్కుల సాధన కోసం సద్గురు సంత్ సేవలాల్ ను ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన బాటలో నడవాలని సేవాలల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీను, వైస్ ప్రెసిడెంట్ బాణోత్ రమేష్, గుగులోత్ గణేశ్ అన్నారు. శనివారం నెక్కొండ మండలం ఉమ్మడి గోట్లకొండ తండా అజ్మీర మంగ్య నాయక్ తండ లో సేవాలల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీను, వైస్ ప్రెసిడెంట్ బాణోత్ రమేష్, గుగులోత్ గణేశ్, ఏర్పాటుచేసిన సంత్ సేవలాలు జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి హాజరయ్యారు. ముందుగా సద్గురు సంత్ సేవాలాల్ చిత్రపటానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి పూలు వేసి లంబాడీల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్, దుడిమెట్ల కొమురయ్య, కూనూసూత్ నైజాం,ఆవుల శ్రీనివాస్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పార్వతి శంకర్, ఎంపీటీసీ సరోజ శంకర్,గణేశ్, అజ్మీరా, మాంగ్య తండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివలల్ గొట్లకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ వెంకట్రాం బొంద్యాలు కీమా శక్రు నెహ్రూ యువ నాయకులు వినోద్ నవీన్ వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడాకారులకు అవసరమైన అన్ని వసతుల ఏర్పాట్లు

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-స్టేడియం మరమ్మత్తులు,అదనపు సౌకర్యాలకు కోసం ప్రతిపాదనలు**

**-సర్దార్ పటేల్ క్రీడా ప్రాంగణంను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 15(తరంగాలు) ఖమ్మం :**
క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్,షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్,జిమ్నాస్టిక్స్ హాల్,లాన్ టెన్నిస్ కోర్టు,ఆర్చరీ కేంద్రం,వాల్ బాల్ కోర్టు,ఓపెన్ జిమ్,నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం,ఇన్ డోర్ గేమ్,స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ,క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు .ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని,స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని,వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి,యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి,కోచ్ మతీన్,మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే



-ఎమ్మెల్సీ కవిత



**ఖమ్మం జిల్లా బ్యూరో/జనవరి 15(తరంగాలు) ఖమ్మం :**
దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో ఖమ్మంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ,ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని,రీ సర్వే చేస్తే మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందన్నారు.అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు.ముస్లింలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లింలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లింల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లింల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.తన నివాసంలో కవితకు మొక్కను బహుకరిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.తద్వారా లెక్కలు సరైనవా? కావా? అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని ,టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు.అక్రమ కేసులకు తలొగ్గేదే లేదు, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటాం.ఏ కారణం లేకుండా బీఆర్ఎస్ కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న నాయకులను టార్గెట్ చేస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించిన బీఆర్ఎస్ కార్యకర్త లక్కినేని సురేందర్ ను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులతో కలిసి ఖమ్మం జైలులో కవిత పరామర్శించారు.ఖమ్మం జైలు ముందు మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత, చిత్రంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తదితరులు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ప్రభుత్వం దుర్వినియోగం చేస్తున్నదని మండిపడ్డారు.అక్రమ కేసులతో కేసీఆర్ సైన్యాన్ని కట్టడి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని, కానీ కేసీఆర్ ని,ఆయన సైన్యాన్ని కట్టడి చేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు.కాంగ్రెస్ వైఫల్యాలను ప్రశ్నించకుండా తమను ఆపలేరన్నారు.ప్రభుత్వ వైఫల్యాలన్ని, మోసాలన్నీ ప్రజల మనసుల్లోకి వెళ్లిపోయాయని,రైతులు, విద్యార్థులు, మహిళలతో పాటు అన్ని వర్గాలు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నాయని తెలిపారు.14 నెలల పాలనలో రాష్ట్రానికి ఒరగబెట్టిందేమీ లేదని అందరికీ తెలిసిపోయిందని, ఆ భయంతోనే ఎవరిని పడితే వాళ్లను కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని చెప్పారు. గ్రామ సభల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకు సురేందర్ పై అక్రమ కేసు నమోదు చేసి జైలు పంపారని, ప్రభుత్వం నడపడం చేతగాక, పథకాలు అందించడం చేతకాక వైఫల్యాలను కప్పిపెట్టుకుంటామంటే కుదరదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంట పడుతూనే ఉంటామ, అక్రమ కేసులకు తలొగ్గేదే లేదని, ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని కవిత అన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






**వరంగల్ ప్రతినిధి ,15 ఫిబ్రవరి, తరంగాలు :**
వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈగ మల్లేశం



**హసన్ పర్తి,15ఫిబ్రవరి,తరంగాలు:**
నూతన వధూవరులను కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆశీర్వదించారు. శనివారం హసన్ పర్తి మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భూషబోయిన సంపత్ యాదవ్ కుమారుని వివాహానికి కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల బోర్డు పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్,గ్రేటర్ వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య,వీరితో పాటు మాజీ జడ్పీటీసీలు,మాజీ కార్పొరేటర్లు,మాజీ సర్పంచ్ లు,టిఎన్జిఓస్ నాయకులు మార్గం భిక్షపతి, సమ్మయ్య,మల్లయ్య,సిలువేరు కుమారస్వామి, సోమన్న,వెంకటేశ్వరరావు,ఐలయ్య,కరిమిల్ల సంపత్ రావు, గుమ్మడి హరిబాబు,నెహ్రూ రెడ్డి, అన్నమనేని దేవేందర్ రావు,సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలి





-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ ప్రతినిధి,15 ఫిబ్రవరి, తరంగాలు**
రహదారుల మరమ్మతులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ లో హైబ్రిడ్ వార్షిక నిర్వహణ కింద రోడ్ల భవనాల శాఖ ద్వారా మరమ్మతులు, బలోపేతం అప్ గ్రేడేషన్, రీసర్ఫేసింగ్ చేస్తున్న రహదారులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభానికి ముందే రోడ్లపై గుంతలు నింపడం, మరమ్మతులు,నవీకరణ, అత్యవసర పునరుద్ధరణ పనులను వెంటనే చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా వరదల సమయంలో దెబ్బతిన్న నర్సంపేట నెక్కొండ రోడ్డు ను , నెక్కొండ గూడూరు రోడ్డు, కేసముద్రం నెక్కొండ రోడ్, లను పరిశీలించి రోడ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. వెంకటాపూర్ గ్రామం సమీపంలో వరదల వల్ల రాకపోకలకు అంతరాయం కలిగిన రెండు లో లెవెల్ కాజ్వే లను, రోడ్డు ఆనకట్ట పై వేసిన పైపులైను పరిశీలించి వెంటనే బిటి సర్ఫేసింగ్ చేయాలని ఆదేశించారు. అదేవిధంగా హనుమకొండ, నర్సంపేట, మహబూబాబాద్, నర్సంపేట రోడ్డును,పాకాల రోడ్డును కూడా మరమ్మత్తులకు ప్రతిపాదించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా రోడ్ల భవనాల శాఖ డీఈ రమాదేవి, ఏఈ గోపి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా జననేత బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి వేడుకలు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 15(తరంగాలు):**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు, నిరంతర సృజనశీలి, కల్లు గీత కార్మికుల హక్కుల కోసం సాధనకోసం తన జీవితకాలం కృషి చేసిన మహనీయుడు, కీర్తిశేషులు బొమ్మగాని ధర్మభిక్షం. అయన జయంతి సందర్భంగా ఆ మహానుభావుడిని స్మరించుకోవడం అంటే తాను నమ్మిన సిద్ధాంతం కోసం కడదాక నిలబడిన ప్రజా నాయకుడిని, మట్టిమనిషిని గుర్తుచేసుకోవడమే.3సార్లు ఎమ్మెల్యేగా,2సార్లు ఎంపీగా, ఏ పదవిలో ఉన్నా, లేకున్నా పేదప్రజల హక్కులకోసం, వారి అభివృద్ధి కోసం పాటుపడిన మహా నాయకుడు. తాను చిన్నతనంలో చేపట్టిన ఎర్రజెండాను జీవితాంతం తన భుజాలపై మోసిన స్వార్థంలేని నాయకుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యంగా నల్గొండ జిల్లా రాజకీయాల్లో ఆయనది చెరిపివేయలేని చరిత్ర,ప్రతి ఇంటికి పరిచయమే అవసరంలేని మహానేత. పీడిత తాడిత ప్రజల ఆత్మబంధువు ధర్మభిక్షం. ఈ కార్యక్రమంలో ఎరుకల హేమేందర్ గౌడ్, కిసరి బాలరాజ్ గౌడ్, పేలిమెల్లి శ్రీధర్ గౌడ్, ముక్కర్ల మల్లేష్ యాదవ్, బందారపు బిక్షపతి గౌడ్, కౌకుంట్ల బాల్రెడ్డి, కోలా కృష్ణ గౌడ్, ఈదాలు,బుడేగే సత్తయ్య గౌడ్, పల్లెపాటి మహేష్, ముదిరాజ్, నాగ మల్లేష్, ముత్యాలు, బుగ్గ ఆంజనేయులు, గ్యదపాక బాల నరసయ్య,కొన్ని సంజీవ, శివరాత్రి గణేష్,శ్రీనివాస్ వడ్డెర,పల్లపు మహేష్, మల్లయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పాలన దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట,ఫిబ్రవరి 15, (తరంగాలు):**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈఓ గా సహస్ర ,ఎంఈఓగా త్రైత శ్రీ. పాఠశాల చైర్మన్గా జస్వంత్. హెచ్ఎంగా తరుణ్ కుమార్. వైస్ ప్రిన్సిపల్ గా కరుణ శ్రీ. ఎంపీడీవో గా ప్రసన్న . ఎం పి ఓ భరత్. డాక్టర్లుగా తిరుమల, వినోద్ కుమార్. పీఈటీలుగా అమృత వర్షిని ,ప్రియాంక, హిమబిందులు వ్యవహరించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం వహించరన్నారు. కష్టపడి చదివిన విద్యార్థికి ఉన్నత స్థానంలో ఉంటారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు .ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, (తరంగాలు):**
నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామానికి చెందిన కూస సుగుణ ృ మల్లారెడ్డి దంపతుల కనిష్ట పుత్రుడు రవికుమార్ ృ మనీషా ల రిసెప్షన్ వేడుకలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై నూతన జంటను నిండు మనసుతో ఆ9శీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతడి వీరారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, నెక్కొండ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధన రమేష్, సీనియర్ నాయకుడు కూస సుదర్శన్ పటేల్, నెక్కొండ బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ నాయకులు ఉప్పుల దేవేందర్, కూస కుమారస్వామి, పెండ్లి రాజేందర్, పెంతల రాజు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస కరుణాకర్, నెలిగొండ సూరయ్య, చెవ్వ యాదగిరి, కూస రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన-శాస్త్ర ప్రదర్శన సూపరో సూపరు

**మురిసిన విద్యార్థుల తల్లిదండ్రులు**

**సెయింట్ మేరీస్ హైస్కూల్లో సందడి**







**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (తరంగాలు):**
విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఉన్న సెయింట్ మేరీస్ హైస్కూల్ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సెయింట్ మేరీస్ స్కూల్ ఉపాధ్యాయులు వివిధ రకాల సైన్స్ పరికరాలను తయారు చేసేందుకు సూచనలు చేయడం జరిగింది. దీంతో విద్యార్థినిలు వారికి తోచిన విధంగా సైన్స్ పరికరాలను తయారు చేసి సిద్ధం చేసిన వాటిని శనివారం సెయింట్ మేరీ స్కూల్ ఆవరణలో ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు విజ్ఞాన ప్రదర్శనను తిలకించి తమ పిల్లల ప్రగతి చూసి మురిసిపోయారు. ఈ విజ్ఞాన ప్రదర్శన ఆకర్షణీయంగా నిలవడంతో సెయింట్ మేరీస్ హైస్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

# పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**వరంగల్,15 ఫిబ్రవరి, తరంగాలు :**
అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని, పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు.17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు,పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసిఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్,డిఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు స్ఫూర్తితో పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్సు పంపిణీటిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్

# శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు స్ఫూర్తితో పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్సు పంపిణీ

**-పేద గిరిజన విద్యార్థులకు నోటు బుక్స్ పంపిణీ చేసిన... గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోత్ కిషన్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**
స్థానిక మానుకోట జిల్లా పట్టణ శివారు సాలర్ తండాలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో భాగంగా పేద గిరిజన విద్యార్థులకు నోట్ బుక్, పుస్తకాలు, పెన్సిల్, పెన్నులను ప్రధానం చేయడం జరిగింది. గిరిజన చైతన్య వేదిక అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలని భారతదేశంలోని వేల సంవత్సరాలుగా బంజారా ల ఆరాధ్య దైవంగా ఉన్నారు .అలాగే మహిళల చైతన్య కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం బంజారా జాతి విజ్ఞానమ్ కోసం ఎంతో కృషి చేసిన మహానాభావుడు అని కొనియాడారు. సమాజంలో బంజారాలు ధర్మం కోసం పనిచేయాలని జాతి మేల్కొల్పులో భాగస్వాములు కావాలని తెలిపారు. సేవాలాల్ జయంతి జరుపుకివడమే ముఖ్యం కాదు సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, మార్గాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పేదలకు అనాథలకు విద్యార్థులకు సహాయ సహకారం అందించాలని విద్యలో విద్యాభివృద్ధి లో ఎదుగుదలకు తోడ్పాడాలని చేయూత ఇవ్వాలని కిషన్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహమ్మద్ రిజ్వానా ,తెలంగాణ గిరిజన సంఘము జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న నాయక్, మండల ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ లింగాల సాగర్, అంగన్వాడీ ఉపాధ్యాయులు లలిత, యాకమ్మ, విజయ, రమ్య ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షులు మనోహర్ చౌహాన్ .విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నిరంతరం జ్ఞాన సముపార్జన చేయాలి

**-ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలి**

**-ఉప్పరపల్లి విద్యార్థుల తల్లిదండ్రులు , ఉపాధ్యాయుల సమావేశంలో తహసిల్దార్ ఫణి కుమార్**






**చెన్నారావుపేట,ఫిబ్రవరి 15, (తరంగాలు):**
ఒత్తిడికి లోను కాకుండా పరీక్షలకు సన్నద్ధం కావాలని చెన్నారావుపేట తహసిల్దార్ ఫణికుమార్ అన్నారు. చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీరాం సునీత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో చెన్నారావుపేట మండల తహసిల్దార్ ఫణికుమార్ పరిశీలకులుగా పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 125 హైస్కూల్ లలో వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులను పాఠశాలలలోని వివిధ విషయాల పరిశీలనకు, తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి పరిశీలకులుగా నియమించారు. పదవ తరగతి విద్యార్థులను మరియు తల్లితండ్రులను ఉద్దేశించి జిల్లా పరిశీలకులు, చెన్నారావు పేట తహసిల్దార్ ఫణి కుమార్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని పక్కన పెట్టి ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఫలితాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు,కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి ఉన్నతమైన పేరు తీసుకొచ్చే విధంగా పదవతరగతిపరీక్షలువ్రాయడానికిసిద్ధంకావాలన్నారు.విద్యార్థి స్థాయి నుంచే ఎంచుకున్న రంగంలో విజయం సాధించేవరకు కృషి, పట్టుదలతో ముందుకుసాగాలన్నారు .మానవ జీవనపరిణామ క్రమంలోని వివిధ దశలను చక్కటి వివరణలతో వివరించారు.పదవ తరగతి ఫలితాలు ఉన్నత విద్యావిధానానికి మార్గం లాంటివన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపొందుతుందని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, దేశం,సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని అన్నారు.విద్యార్థులు లక్ష్యం ఏర్పరుచుకొని ఆ దిశగా ప్రయత్నాలు సాగించాలని ఉపాధ్యాయులు వారికి పూర్తి సహకారం అందించాలని అన్నారు.ర్యాంకులు, మార్కులు కొలమానం కాకుండా సబ్జెక్టుల వారిగా విద్యార్థులు విషయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలని సూచించారు. ప్రత్యేక తరగతులకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరుకావాలన్నారు.ఉపాధ్యాయులు నెల వారి పరీక్షలు నిర్వహించడం, సబ్జెక్టుల వారిగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడంచేయాలన్నారు.విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రస్తుతం అంటు రోగాలు ప్రబలుతున్నందున విద్యార్థులు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరాం సునీత మాట్లాడుతూ ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అకడమిక్ పరంగానే కాకుండా వివిధ రకాల సహపాఠ్య కార్యక్రమాలలో రాష్ట్రంలోనే ఉత్తమ పాఠశాలగా గుర్తించబడినదని, ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చొరవ చూపుతున్నారని ,విద్యార్థులను ఇప్పటినుండే పదో తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగి శశిధర్, కె. సంతోష్ కుమార్ ,పిన్నింటి బాలాజీ రావు, సిహెచ్. మాధవి, గజవెల్లి సుందర్, వర్థెల్లి సతీష్ కుమార్, రమాదేవి, వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు తెలంగాణ భవన్ లో ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ





**-ఈయొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, శాసనమండలి బిఆర్ఎస్ పార్టీ విప్ శ్రీమతి సత్యవతి రాథోడ్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 15 (తరంగాలు)**

దేశవ్యాప్తంగా 16 కోట్ల మంది గిరిజనులు ఒకే భాష మాట్లాడేవారు ఉన్నారు అయితే 286వ జయంతి జరుపుకుంటున్నాం కెసిఆర్ గిరిజనులకు ఒక మార్గదర్శిగా వారికి దిశా నిర్దేశం చేసేవారు, గిరిజన జాతికి కెసిఆర్ ముఖ్యమంత్రి అయినాక సేవాలాల్ జయంతి అధికారికంగా నిర్వహించి భావితరాలకు సేవలాల్ మార్గాన్ని చూపించవచ్చు అని ఆలోచించి నిరూపించిన నాయకుడు కేసీఆర్, గొప్పగా గిరిజన బిడ్డలు ఆత్మగౌరవంతో బతికే విధంగా సమాజంలో అందరితో సమానంగా తలెత్తుకొని బతికే విధంగా అన్ని రకాలుగా అవకాశం కల్పించిన నాయకుడు కేసిఆర్ అని నేను ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను, నేను సత్యవతి రాథోడ్ గా ఎక్కడో మారుమూల తండాలో పుట్టి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని రాజకీయాలకు వచ్చాను గత ప్రభుత్వంలో మన జాతికి సేవ చేసే అవకాశం కేసీఆర్ ఇచ్చిర్రు, నేను కేసీఆర్ గురించి గొప్పగా చెప్పడం నేను మంత్రి అయినందుకో ఎమ్మెల్సీగా ఉన్నందుకో చెప్పట్లేదు ఇక్కడ ఉన్న అందరం కూడా అనేక ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాం అందరికి తెలుసు గ్రామానికి తండాలు ఊరికి దూరంగా విసిరేయబడి ఉండి అంటే తండాలకు సరైన సౌకర్యాలు లేక తండాలను గ్రామపంచాయతీలు



చేయాలని అనేక వేదికల మీద కొట్లాడినం,గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిర్రు కానీ అమలు చేయలేదు తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసి దాదాపు 3200 మంది గిరిజన బిడ్డలు వాళ్ళ తండాలు పాలించుకునే అవకాశం కల్పించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను, పక్కనే బంజరహిల్స్ అంటే ఒకప్పుడు బంజారాలు ఉన్నా ప్రదేశంలో కెసిఆర్ బంజారా భవన్ నిర్మించారు, గతంలో వరంగల్ పార్లమెంట్ సీటు జనరల్ గా ఉంటే అక్కడ రవీందర్ నాయక్ ఎంపీ చేసిన ఘనత కెసిఆర్ గారిది, ఎంతోమంది గిరిజన బిడ్డలకు రాజకీయంగా అవకాశాలు కల్పించిన చరిత్ర కెసిఆర్ గారిది, కాంగ్రెస్ పార్టీ అనేక అమలు కానీ హామీలు ఇస్తా ఉంది నేను ఛాలెంజ్ చేస్తా ఉన్నా రేవంత్ రెడ్డి ని గవర్నర్ కోటాలో గిరిజన బిడ్డని ఎమ్మెల్సీ చేయమని....భారతదేశ చరిత్రలో ఒక గిరిజన మహిళ మాలోత్ కవిత 40 ఏళ్లలోపే పార్లమెంట్లో అడుగుపెట్టిందంటే కేసీఆర్ సాహసోపేత నిర్ణయమని, ఇలాంటి సాహసాలు కాంగ్రెస్ బిజెపిలు చేస్తాయా అని నేను అడుగుతా ఉన్నా,కేసీఆర్ గిరిజనులకు అనేక అవకాశాలు ఇవ్వాలని ఆలోచన చేసే వారు, గతంలో కేసీఆర్ రిజర్వేషన్ పెంచి, 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ రాష్ట్రంలో 10% గిరిజనులు ఉన్నారు ప్రతి బడ్జెట్లో 10% పెట్టాలని దానికి సరి సమానంగా డబ్బులు ఖర్చు పెట్టి గిరిజనులను ఆదుకున్నది కేసీఆర్, స్వాతంత్రం వచ్చిన 75 ఏళ్లలో 65 ఏళ్లు పాలించిన వాళ్లు 90 గురుకులాలు గిరిజనులకు నిర్మిస్తే,తర్వాత 95 గిరిజన గురుకులాలు డిగ్రీ పీజీ విద్యవృత్తి కోర్సులకు అవకాశం ఇచ్చింది కేసీఆర్ గారు చాలామందికి విదేశీ విద్య కోసం అనేక దేశాలకు వెళ్లిన విద్యార్థులకు 20 లక్షలు ఇచ్చి విద్యార్థులను ఆదుకున్న కేసీఆర్, అదే విద్యార్థులను ఆదుకునే వారు లేక చదువు మానేసి వెనక్కి వస్తున్న విద్యార్థులు ఈ ప్రభుత్వంలో గిరిజనులు అనాధలు అయ్యారు రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మీద నిలబడడు ఏమన్నాడు రేవంత్ రెడ్డి ఉన్న రెండు కార్పొరేషన్లు సరిపోవు ఇంకా మీకు మూడు కార్పొరేషన్లు ఇస్తా అన్నాడు ఇప్పటిదాకా దిక్కులేదు, గిరిజనులను ఈ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుంది, దయచేసి మా హక్కులను హరించవద్దు అని నేను డిమాండ్ చేస్తున్నా అన్నారు. సత్యవతి రాథోడ్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, మహమూద్ అలీ, మాజీ ట్రైకర్ చైర్మన్ రామచంద్రనాయక్, మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ నాయక్, బానోత్ చంద్రావతి, మాజీ ఎంపీ మాలోత్ కవిత,జాన్సన్ రాథోడ్, గూగులోత్ శ్రీరామ్ నాయక్, మన్యు ప్యాట్నీ, బోడ శ్రీను నాయక్, ఊకంటి యాకూబ్ రెడ్డి, తదితరులు.

# ఓ ప్రముఖ పత్రికలో వచ్చిన వార్త కథనాన్ని ఖండించిన తహసీల్దార్ ఇక్బాల్

**-వార్తలు రాసేముందు నిజ నిర్ధారణ చేసుకోవాలి**

**-తప్పుడు కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు**

**-జర్నలిస్టులంటే నాకు అపారమైన గౌరవం ఉంది**

**-తప్పుడు వార్తలు రాయొద్దు... పత్రికలపై నమ్మకాన్ని కోల్పోతారు**

**-అధికారి వివరణ లేకుండా వార్త రాయడం.. వారిని అగౌరవ పరచడమే**




**వరంగల్,15ఫిబ్రవరి, తరంగాలు :**

పత్రికలు అనేవి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదిగా,ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుకగా, అవినీతి అధికారుల,ప్రజా ప్రతినిధిల గుండెల్లో రైళ్ళు పరిగెత్తే విదంగా వుండేలా వుండాలి కానీ పూర్తి సమాచారం లేకుండా,అవగాహన రాహిత్యమైన వార్తలు రాయొద్దని ఆలా అర్ధం,పర్ధం లేని రాతల వాళ్ళ కుంటుంబాలు చాలా కుటుంబాలు బాధ పడుతాయని ఓ విశ్రాంత రెవిన్యూ ఉద్యోగి అభిప్రాయపడ్డారు. అన్న... తమ్ముడు.. ఓ తాహసిల్దార్ అనే శీర్షికపై ఆ సీనియర్ విశ్రాంత రెవిన్యూ అధికారి స్పందిస్తూ విలేఖరులు కూడా వార్త రాసేటప్పుడు వెనక ముందు ఆలోచించుకోవాలె. ఫలానా అధికారి మీద రాస్తున్నప్పుడు ఆ అధికారి గురించి కూడా తెల్సుకోవాలన్నారు. ఆ అధికారి నిజాయితీ పరుడా కాదా అనేది తెల్సుకొని వార్త రాస్తే కొంచెం ప్రజలలో పేపర్ తో పాటు ఆ పత్రిక విలేకరికి కాస్త గౌరవం కూడా పెరుగుతుంది.కానీ ఏది పడితే అది రాస్తే ఎట్లా? దానికి చిన్న ఉదాహరణ చెప్తున్నాను. ఇప్పుడు అన్నా తమ్ముడు తహసిల్దార్ అని తహసిల్దార్ మీద దుమ్మెత్తి పోసిన పాపం ఆ ఎంత మానసిక వేదనకు గురైందని అర్థమవుతున్నది. తను అంకేశ్వరపు కొమురయ్య అనే వ్యక్తి హైకోర్టు కి వెళ్లడం జరిగింది. తన సర్వే నెంబర్ 73/ఏ/3 లో ఎ.1.14 గుంటల భూమిని ఒక ముస్లిం వ్యక్తి దగ్గర కొనుక్కున్న నేను సాదా బైనామా అప్లికేషన్ పెట్టుకుంటే కలెక్టర్ కాని ఎమ్మార్వో కాని పాస్ బుక్ ఇవ్వట్లేదని హైకోర్ట్ కి వెళ్లడం జరిగింది. దానిమీద న్యాయ స్థానం ఏం చేసిందంటే ఎనిమిది వారాల్లోగా చర్య తీసుకోండి లీగల్ గా ఏది ఉంటే అది అన్నారు. ఆర్డర్ పట్టుకొని ఈ వ్యక్తి సదరు అంక్కేశ్వరం కొమరయ్య సిటిజెన్ చాట్ అంటే మీ సేవలో దరఖాస్తు పెట్టుకుంటాడు. అంటే నాకు పాస్ బుక్ ఇవ్వండి కోర్ట్ ఆర్డర్ ఇచ్చిందని ఏ సర్వే నెంబర్లు పెడతాడు అయ్యా అంటే వాళ్ళ తమ్ముడు నెంబర్ల మీద పెడతాడు. ఏ సర్వే నెంబర్లు అంటే 73/ఏ/3 పెడతాడు. పెడితే ధరణిలో ఏమైతది ఇగ కేసీఆర్ ప్రవేశపెట్టిన విషయం తెలుసు కదా. ఈయన కోర్ట్ ఆర్డర్ ని అప్లై చేసి అప్లోడ్ చేయడం వలన స్టేటస్ లో ఏమొచ్చింది ఇష్యూ ఆఫ్ పిపిబి -కోర్టు కేసు అనేది అడిషనల్ కలెక్టర్ దగ్గర పెండింగ్ ఉన్నది అనేది వచ్చింది. ఇగ ఈ విలేకరి ఏం రాసిందు ఎమ్మార్వోనే ఉద్దేశపూర్వకంగా వివాదాస్పదంగా కావాల్సుకొనే ఏదో చేసి రిమార్కులో కోర్ట్ కేసు పెండింగ్ ఉన్నదని,అంటే అన్న కోర్ట్ కి పోతే తమ్ముడు పేరు మీద కోర్ట్ కేసు ఉన్నదని అప్డేట్ చేసిండని రాసిండు. ఎమ్మార్వో అనేది తప్పు చేసిండు అని ఈయన మీద అనుమానాలు వస్తున్నాయని పెట్టిండు. ఇలా రాయడం వెనుక ఆంతర్యం ఏమిటీ ఎందుకంటే దరఖాస్తు చేసుకున్న వాడే తమ్ముడు సర్వేనెంబర్ మీద దరఖాస్తు చేసుకున్నాడు ధరణిలో ఆ కేస్ పెండింగ్ ఉన్నదని ఇచ్చిండు. ఇకపోతే స్వయంగా జిల్లా కలెక్టర్ భూమి మీద నువ్వు లేవని అనట్లేదు నువ్వు కొనలేదని అనట్లేదు నువ్వు కొన్నావు. భూమి మీద ఉంటే ఉండవచ్చు కానీ ఇది సాదా బైనామ కేసు కాబట్టి ఇప్పట్లో మేము చేయలేమని నోటీసు పిటిషనర్ కు ఇచ్చిండు. ఇవన్నీ పరిగణలోకి తీసుకోలే. పూర్తి అవగాహన తో వార్తలు రాస్తే బాగుంటుందని,ఈ మధ్యకాలంలో ఇలాంటి రాతలు ఎక్కువ అవుతున్నాయని జర్నలిజంలో జరిగే తప్పు ఒప్పులు యాజమాన్యాలు సరి చేసుకోవాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించ్చారు. ఇలాంటి తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవాలని,అర్ద రహితమైన వార్తల వల్ల చేయని తప్పుకు అధికారులు,వారి కుటుంబాలు బాధ బాధపడాల్సి వస్తుందని,అధికారులపై వార్తలు రాసే ముందు సంబంధిత అధికారుల వివరణ తీసుకొని రాయడం మంచిదని హితావు పలికారు. రైళ్ళు పరిగెత్తే విదంగా వుండేలా వుండాలి కానీ...పూర్తి సమాచారం లేకుండా,అవగాహన రాహిత్యమైన వార్తలు,రాయొద్దని ఆలా అర్ధం,పర్ధం లేని రాతల వల్ల కుంటుంబాలు చాలా కుటుంబాలు బాధపడుతాయని ఓ విశ్రాంత రెవిన్యూ ఉద్యోగి అభిప్రాయపడ్డారు. అధికారులపై వార్తలు రాసే ముందు సంబంధిత అధికారుల వివరణ తీసుకొని రాయడం మంచిదని హితువు పలికారు.

# కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా ఎన్నికైన మీనాక్షి నటరాజన్ కి అభినందనలు

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్,15 ఫిబ్రవరి, తరంగాలు :**

తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమితులైన మీనాక్షి నటరాజన్ కి టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. 1999 సంవత్సరంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షురాలిగా ప్రస్థానం ప్రారంభించిన మీనాక్షి నటరాజన్ తదనంతరం 2008లో ఏఐసీసీ కార్యదర్శి ఎంపికయ్యారన్నారు 2022లో భూదానోద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మీనాక్షి నటరాజన్ తెలంగాణలో పర్యటించారని గుర్తు చేశారు 2023 సంవత్సరంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికల పరిశీ లకు రాలుగా పని చేసిన మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా రావడం ఆనందంగా ఉందన్నారు సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన మీనాక్షి నటరాజన్ ను తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జిగా నియమించినందుకు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు మీనాక్షి నటరాజ్ సారథంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో మరింతగా బలోపేతం కావాలని ఆశిస్తున్నట్లు వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి,15ఫిబ్రవరి, తరంగాలు :**

వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు పూరుగుజ్జ కవిత కుమార్తె అక్షయ- హరీష్ ముదిరాజ్ ల వివాహ మహోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్, మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం

**శాలువాతో సత్కరించిన మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్**



**వర్షన్నపేట,15ఫిబ్రవరి, తరంగాలు :**

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు తూల్ల రవి ని మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వర్ధన్నపేట మండలం కొత్తపెల్లి గ్రామానికి చెందిన తూల్ల రవి ఇటీవల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా ఎస్సీ విభాగం మండల ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్,ఎస్సీ సెల్ అధికార ప్రతినిది కందిక ఎల్లస్వామి నియోజకవర్గ కేంద్రంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ పేద బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీలోనే సముచిత స్థానం దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించేలా పని చేయాలని కోరారు.

# తూల్ల రవిని సన్మానించిన దళిత,ప్రజా సంఘాల నాయకులు



**వర్దన్నపేట,15ఫిబ్రవరి, తరంగాలు :**
ల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామకమైన తూల్ల రవిని వర్దన్నపేట దళిత,ప్రజా సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం వర్దన్నపేట మండల కేంద్రంలోని రవి నివాసంలో దళిత,ప్రజా సంఘాల నాయకులు తూల్ల రవిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మల్లెపాక సమ్మయ్య,కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ సూరారపు నిరంజన్,జనగాం చంద్రమౌళి, ఈరెల్లి శ్రీనివాస్,మరుపట్ల అంజయ్య,చెన్న రాజు, తుమ్మల కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**మిర్యాలగూడ ఆర్సీ, 15 ఫిబ్రవరి, తరంగాలు:**
మిర్యాలగూడ పట్టణంలో టీ జి యస్ పీ డీ సీ ఎల్ మిర్యాలగూడ డివిజినల్ కార్యాలయంలొ కోట విజయ్ కుమార్(జే ఏ సి) ఆధ్వర్యములో ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీ జి యస్ పీ డీ సీ ఎల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్టాటస్టికల్ అధ్యక్ష కార్యదర్శి ల నూతన కమిటీ ఎన్నిక

**–అధ్యక్షులు గా వడ్డేపల్లి వినోద్ కుమార్ ఎన్నిక**



**భువనగిరి,తరంగాలు:**
శనివారం జరిగిన తెలంగాణ ఎకనామిక్,స్టాటిస్టిక్స్ సెల్ ఆర్డినేట్స్,అసోసియేషన్ఎన్నికలు సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ యాదాద్రి, భువనగిరి జిల్లాలో అధ్యక్షుడు ధరణికోట భగత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వడ్డేపల్లి,వినోద్ కుమార్, సెక్రటరీగా గా జయంత్, ఉపాధ్యక్షుడిగా గుణగంటి వెంకటేష్,జాయింట్ సెక్రటరీ, కృష్ణ,కోశాధికారిగా సంతోష్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీను,పబ్లిసిటీ సెక్రటరీగా శ్రావణి,ఇ.సి,మెబర్లుగా శారద,భభిత లను ఎన్ను కోవడం జరిగింది. ఈ సమావేశంలో జేఏసీ చైర్మన్ జగన్మోహన్,ప్రసాద్, కార్యదర్శి మరియు కోశాధికారి శ్రీకాంత్, టి,జి,ఒ,కోశాధికారిఉపేందర్ రెడ్డి,ముఖ్య అతిథిగా,పాల్గొన్ని ఎన్నికైన వారికి అభినందనలు తెలిపి,శాలువుతో సత్కరించడం జరిగింది.

# ఇరువురి కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**తరంగాలు:జగిత్యాల జిల్లా**



కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన ఇరువురు ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు మండల కేంద్రం ఇబ్రహీంపట్నం కు చెందిన ముక్కెర శ్రీనివాస్ తల్లి ఇదే గ్రామానికి చెందిన తోట ముత్తన్న లు ఇటీవల మరణించారు జువ్వాడి కృష్ణారావు ఇరువురి స్వగృహాల్లో కుటుంబ సభ్యులను పరామర్శించారు కృష్ణారావు వెంట ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి ఏ ఏం సి వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దూదిగామ్ గంగాధర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పిరి అశోక్, రెబ్బటి రాజశేఖర్, బర్కం మనోజ్,మధు,వెంకటేష్ తదితరులు ఉన్నారు

# ప్రతి ఎకరాకు సాగునీరు అందేవిధంగా కృషి చేస్తాం










**–వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**వర్ధన్నపేట, 15ఫిబ్రవరి,తరంగాలు:**
ప్రతి ఎకరాకు సాగునీరు అందేవిధంగా కృషి చేస్తామని రైతులు దిగులు చెందొద్దని వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్దన్నపేట మండల పరిధిలోని ల్యాబర్తి గ్రామం మీదుగా వెళ్తున్న ఫీడర్ ఛానల్ (కెనాల్ కాలువ) లో చెట్లు,పిచ్చి మొక్కలు పెరిగి దిగువన ఉన్న రావూరు గ్రామంలోని పంట పొలాలకు నీళ్లు వెళ్లడం లేదని రైతులు ఇటీవల వర్ధన్నపేట నాగరాజు దృష్టికి తీసుకురాగానే శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి ఫీడర్ ఛానల్ ను పరిశీలించి జెసిబి సహాయంతో చెట్లను పిచ్చి మొక్కలను తొలగించి దిగువకు నీరు అందించే విధంగా కృషి చేసినందుకు ల్యాబర్తి,రావూరు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్యపడొద్దని అపోహలకు పోవద్దని రైతుల కోసం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి రైతులను రాజును చేస్తూ మూడు పంటలకు నీళ్లు అందించాలనే గొప్ప సంకల్పంతో రాష్ట్రంలో ఎలా అయితే పనిచేస్తున్నారో అలాగే మన వర్ధన్నపేట నియోజకవర్గంలోని రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించే వరకు తాను కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ జిల్లా సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్,వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,మండల,గ్రామ స్థాయి నాయకులు,కార్యకర్తలు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట

**-కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు ఎర్రబెల్లికి లేదు**

**-తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**

**హైదరాబాద్, 15ఫిబ్రవరి, తరంగాలు:**
ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్య యుతంగా పూర్తి మెజారిటీ ఎమ్మెల్యేలతో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోతుందని దయాకర్ రావు మాట్లాడడం ఆయన అధికార దాహానికి నిదర్శన్నారు. ఆదరించి అందలం ఎక్కించిన తల్లి లాంటి టిడిపి పార్టీని మోసం చేసి తమ కులబంధువులైన ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఎల్పీలో టిడిపి ఎమ్మెల్యేలను విలీనం చేసింది వాస్తవం కాదా ? మోసం కుట్రలు ఎమ్మెల్యేలను ప్రలోభాలకు గురి చేయడంలో దయాకర్ రావు దిట్ట కాబట్టి ఆయన కదలికలపై మాకు అనుమానం ఉందని, ఇట్టి విషయంలో సమగ్ర విచారణ జరపాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి ని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు,గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ఒక్కొక్కటి అమలు చేస్తూ ప్రజల అభిమానం చూరగోరుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరాధారమైన ఆరోపణలు, బదనాం చేయాలని చూస్తే సహించేది లేదంటూ హెచ్చరిస్తూ ఖబర్దార్ దయాకర్ రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం,కాంగ్రెస్ ఎమ్మెల్యేల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరిస్తున్నామని, తెలుగుదేశం పార్టీలో అన్ని పదవులు అనుభవించి డబ్బులు పదవులకు కక్కుర్తి పడి తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ని మోసం చేసిన దయాకర్ రావు ది నేర చరిత్ర అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు లేదని తెలియజేస్తున్నమనీ, తెలంగాణ రాజకీయాల్లో నమ్మకద్రోహానికి ఎర్రబెల్లి దయాకర్ రావు వారసుడనీ, లిబండి సుధాకర్ గౌడ్ టిపిసిసి అధికార ప్రతినిధి తెలిపారు.



# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**చింతపల్లి,తరంగాలు:**
విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉన్నతమైన స్థానాలకు చేరుకుంటారని నవోదయ పాఠశాల కరస్పాండెంట్ అనంతులగౌడ్ అన్నారు,శనివారం చింతపల్లి మండలంలో ని కుర్మేడ్ ఎక్స్ రోడ్ లో ఉన్నటువంటి నవోదయ విద్యాలయంలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులై చాలా చక్కగా బోధించడం ఆనందకరమనే అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా జె కొమరవేణి,జిల్లా కలెక్టర్ గా నదియా జహరిన్, నియోజకవర్గ ఎమ్మెల్యే గా షాయిస్త అఫ్రిన్, డీఈవోగా జి నవ్య,జడ్పీటీసీగా వర్షిత,డిప్యూటీ డి ఓ గా జె సుశాంత్, ఎంఈఓ ఏ అనిరుద్, బాధ్యతలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ బహుమతులు అందజేశారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయులు వంశీ కృష్ణ, సంధ్యారాణి, నజియా,కావ్య, మాలతీ, అఫ్రిన్,మమత,శివమణి,శివాని,జమీరి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

